ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 04, డిసెంబర్ 2025 16 పేజీలు





## దండకారణ్యంలో భారీ ఎదురుకాల్పులు

12 మంది మావోయిస్టులు, ముగ్గురు జవాన్ల మృతి

మరో జవాన్‌కి గాయాలు


కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

చర్ల, డిసెంబర్ 3,(ప్రభాతవార్త)
చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో వరుస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. తాజా భుధవారం ఉదయం

2వ పేజీలో...




547 సర్పంచ్ స్థానాలకు జరగనున్న ఎన్నికలు

ఈనెల 11న జరగనున్న పోలింగ్

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం

ప్రశాంత వాతావరణ కోరుకుంటున్నా ప్రజలు

## ఖమ్మం జిల్లాలో 19 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం

ఖమ్మం, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లాలో జరుగునున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి విడత ఫేస్ 1 లోని మొత్తం 192 గ్రామ పంచాయతీలకు గాను 19 సర్పంచ్ స్థానాలు, 220 వార్డు స్థానాలు ఏకగ్రీవలు అయ్యాయి .మొదట విడుతలో కొణిజర్ల ,రఘునాథపాలెం, వైరా, బోనకల్లు, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండల పరిధిలోనిమొత్తం 192 సర్పంచ్ లకు గాను 19 సర్పంచ్ లు ఏకగ్రీవం కాగా మిగిలిన 547 గ్రామపంచాయతీలలో సర్పంచు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

1740 వార్డులకు గాను , 220 వార్డు ఏకగ్రీవం కాగా మిగిలిన 1520 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

**ఏకగ్రీవాలు అయిన పంచాయతీలు ఇవే** : బోనకల్ మండలంలోని కలకోట గ్రామపంచాయతీ, చింతకాని

2వ పేజీలో...



2వ పేజీలో...

## నిబంధనలకు విరుద్ధంగా.. చేపల పెంపకం

పట్టించుకోని యంత్రాంగం

పొరుగు భూముల సారం కలుషితం

పేటలో మితిమీరుతున్న ఆక్వాకల్చర్

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**
అశ్వారావుపేట పట్టణ పరిసరాల్లో ఆక్వాకల్చర్ సంస్కృతి పెచ్చుమీరుతున్నది. ప్రధానంగా ఊట్లపల్లి చుట్టుపక్కల కొందరు ప్రవాసాంధ్రులు చేపల పెంపకాన్ని వ్యాపారంగా చేసుకున్నారు. ఇందులో తప్పేమీ లేకున్నప్పటికీ.,ఇదేమీ నిషిద్ధం కానప్పటికీ.,దీని ద్వారా ఎదురయ్యే అనేక అనర్థాల నివారణ కూడా మానవాళి మనుగడకు అనివార్యం. ఇందులో ఎన్నో సాంకేతిక అవరోధాలుంటాయి. ముఖ్యంగా ఇలా పెద్దఎత్తున చేపల చెరువులను ఏర్పాటుచేసుకునే వారు అనుమతులు పొందాల్సి ఉంటుంది. స్టేట్ ఫిషరీస్ శాఖకు దరఖాస్తు చేయడంతో మొదలయ్యే దరఖాస్తు ప్రక్రియ పలు దశల్లో సాగుతుంది. అన్నింటికన్నా మించి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్

## నియంతతో బిఆర్ఎస్.. నత్త నడక

రేగా మాట వినకపోతే హుకుం జారి

సతమతమవుతున్న పార్టీ శ్రేణులు

స్థానిక ఎన్నికల పరిశీలకుడికి కూడా తప్పని తిప్పలు

అధిష్టాన నిర్ణయాన్ని సైతం తోసిపుచుతున్న నియంత...!

**కొత్తగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**
ఉద్యమ పార్టీగా అవతరించి ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని తెరపైకి తీసుకొస్తూ... ప్రత్యేక రాష్ట్ర సాధన ఎంత అవసరమో తెలియజేసేలా... జరిగిన సకల జనుల సమ్మెతో పాటు కేసీఆర్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష... ఎందరో త్యాగధనుల


వార్త
30 Nov 2025 - Page 1
రేగాతో కారుకి ముప్పే...
“రేగా”తో “కారు”కి ముప్పే...

2వ పేజీలో...



2వ పేజీలో...

## కిష్టారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురిని మింగిన రహదారి

మృతి చెందిన ఇద్దరు విద్యార్థులే

సత్తుపల్లి ,చంద్రుగొండలో విషాద ఛాయలు

సత్తుపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త
ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం సమీప అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద బుధవారం తెల్లవారుజామున కారు డివైడర్ను ఢీ కొట్టిన ఘోరరోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడకు అక్కడే

## ఖమ్మం జిల్లాలో 19 సర్పంచ్‌లు ఏకగ్రీవం

### (మొదటి పేజీ తరువాయి..)

మండలంలోని రాఘవాపురం , రేపల్లెవాడ మధిర మండలంలోని సిద్దినేనిగూడెం, సైదల్లి పురం గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, వైరా మండలంలోని లక్ష్మీపురం, గోవిందాపురం, నారపునేనిపల్లి, పుణ్యాపురం, రఘునాథపాలెం మండలంలోని మల్లేపల్లి, రేగుల చలక, మంగ్య తండా, రాములు తండా గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అదే విధంగా ఎర్రుపాలెం మండలంలోని గోసవీడు, చొప్పకట్లపాలెం, జమలాపురం, కండ్రిక ,గట్ల గౌరారం , కాచవరం గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా నిలిచాయి. మధుర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం నియోజకవర్గం లోని రఘునాథపాలెం మండలంలో ఏకగ్రీవంగా నిలిచిన పంచాయతీలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి కేంద్రీకరించి ఏకగ్రీవల్ అయ్యేందుకు తెరచాటున వ్యూహాలు చేసినట్లు తెలుస్తుంది. పాలేరు నియోజకవర్గం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన ప్రభావం ఏకగ్రీవాలపై అంతగా కనిపించలేదు. ఈ నియోజకవర్గంలో ప్రతి ఒక్క పార్టీలు బలంగా ఉండటంతో పోటీ నువ్వా నేనా అన్న రీతిలో కొనసాగనుంది. ఈనెల 11న మొదటి విడత మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల సమయం తక్కువగా ఉండటంతో ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు తేరుకునే లోపే ఎన్నికలు ముగిసే అవకాశాలు ఉన్నాయి. గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అంటేనే గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. గొడవలు కక్షలు హత్యలు ఎలా చెప్పుకుంటూ పోతే రాజకీయ రణరంగం గ్రామాలలో తలపించేవి. ప్రస్తుతం అటువంటివి గ్రామాలలో ఎక్కడ కూడా కనిపించడం లేదు. శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, కుటుంబ అభివృద్ధిని , ఆర్థిక వ్యవహారాలను ఇతర అంశాలను పరిధిలోకి తీసుకొని గొడవలకు వెళితే ప్రయోజనం ఉండగానే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదని భావించి ఓటర్లు ఓటు వేసేందుకు మాత్రమే మొగ్గు చూపేందుకు ప్రయత్నిస్తున్నారు. గెలిచేవారు గెలుస్తూనే ఉంటారు. వాడేవారు ఓడిపోతూనే ఉంటారు. గొడవలు రాజకీయ కక్షలకు దూరి కుటుంబాన్ని చిన్నాభిన్నం కాకుండా ఉండేందుకు ముందస్తుగానే రాజకీయాలకు దూరంగా క్షేత్రస్థాయిలో ఉండేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా చేపల పెంపకం

### (మొదటి పేజీ తరువాయి..)

ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) వారు అప్రూవల్ ఇవ్వాలి. ఫాం రిజిస్ట్రేషన్ తంతు ఎలాగూ ఉండనే ఉంది. ఫుడ్ సేఫ్టీ పాత్ర చాలా కీలకం. కారణాలేమంటే చెరువుల్లో చేపల పెంపకం వల్ల ఆక్సిజెన్ క్షీణత సంభవించి తద్వారా విషపూరిత రసాయనాలు నీటిలో విడుదల అవుతాయి. అందువల్ల చేపల శరీర భాగాలూ కలుషితమవడం, వాటిని ఆహారంగా తీసుకునే వారి ఆరోగ్యం ప్రశ్నార్థకమవడం వంటిసమస్యలెన్నో ఇందులో ఇమిడి ఉన్నాయి. చెరువుల్లోని నీటి ఉపరితలంపై సకల జీవుల మనుగడకు చెటు తెచ్చే హానికర నాచు(అలిగే బూమ్స్) విపరీతంగా పేరుకుపోవడం చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.

**ఈసమస్యల నియంత్రణకు అనుమతులు అనివార్యం**

పైన పేర్కొన్న అనర్థాలను కనీస స్థాయిలో నియంత్రించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖల నిపుణుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు అవసరమవుతుంది. "ఆక్వాటిక్ ఎకోసిస్టం" ని వీరు బ్యాలెన్స్ చేస్తారు. చెరువుల్లో ఉత్పత్తి కాబడే చేపల ఆరోగ్య తనిఖీలు, తద్వారా వీటిని ఆహారంగా తీసుకునే మనుషుల ఆహార భద్రతని ఈ నిపుణులు కాపుకాస్తుంటారు. ఇదంతా జరగాలంటే చేపల చెరువుల ప్రారంభదశనుంచే ప్రభుత్వ పర్యవేక్షణ తప్పనిసరి. ఇందాక చెప్పుకున్నట్లు ప్రతీదీ అనుమతితో నడవాల్సి ఉంటుంది. మరి ఊట్లపల్లి పరిసరాల్లోని చేపల చెరువుల యజమానులు ఇలాంటి అనుమతులు తీసుకున్నారా లేదా అనేది ఫిషరీస్ లేదా రెవెన్యూ శాఖలు చెప్పాల్సి ఉంటుంది. ఐతే కనీసం తమను సంప్రదించలేదని రెవెన్యూ వారు అంటున్నారు. ఇది షెడ్యూల్డ్ ఏరియా. ఇక్కడ గిరిజనేతరులకు అవకాశం ఉండదు. ఐతేగియితే ట్రైబల్ పేరుతో ఫాం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అదేవిధంగా చేసుకుని ఉండిఉంటే ఏ గిరిజనుడి పేరుతో రిజిస్ట్రేషన్ అయిందో.,వారిపేరుతో అమ్మకాలు సాగుతున్నాయా, వీరి బ్యాంకు అకౌంట్లకు పేమెంట్లు జమ అవుతున్నాయా, అనేది కూడా ఇక్కడ పరిశీలించాలి. ఇంతకీ ఈ ప్రస్తావన రావడానికి కారణమేమంటే చేపల చెరువుల వల్ల పొరుగున ఉండే పొలాలు లేదా నేలలు కలుషితమవుతాయనే ప్రచారం ఇప్పుడు పెద్దఎత్తున సాగుతున్నది. ఈ చెరువుల్లోని నీరు డ్రెయిన్ ద్వారా పక్క చేలల్లో చేరినప్పుడు అక్కడి పంటలు దెబ్బతినే ప్రమాదమున్నదనే అనుమానాలు పెరుగుతున్నాయి. దీంతో అనేకమంది బయటికి వచ్చి ఈ చేపల చెరువుల అనుమతులను తనిఖీ చేసి, వాటిని నియంత్రించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ చెరువుల్లోని చేపల పెంపకం చట్టబద్ధంగానే ఉంటే ఇబ్బంది లేదు. ఒకవేళ ఎలాంటి అనుమతులూ లేకపోతే మాత్రం తక్షణం రెవెన్యూ, ఫిషరీస్ శాఖలు రంగంలోకి దిగాల్సిన అవసరం ఉన్నది. వివరాల కోసం ప్రభాతవార్త ఫిషరీస్ వారికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడం జరిగింది. అవి బయటికి వస్తే పూర్తి స్పష్టత వస్తుంది.

## నియంతతో బిఆర్ఎస్ నత్త నడక

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రాణ త్యాగాలపై పురుడు పోసుకుని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారం చేపట్టిన టిఆర్ఎస్ పార్టీ... ప్రస్తుత బీఆర్ఎస్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పదేళ్లపాటు పాలన అందించింది. ఇంత చరిత్ర కలిగిన టిఆర్ఎస్ లో ఓ మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేతపట్టి నియంత పోకడలతో పార్టీని నత్తనడకన నడిపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో ఎందరో నాయకులు, వివిధ పార్టీలకు చెందిన సీనియర్ కార్యకర్తలు, తాజా, మాజీలు అందరూ ఆయా పార్టీ టిఆర్ఎస్లో చేరారు. అలాంటిడి ఇప్పుడు గులాబీ పార్టీలోని నాయకులు పార్టీని వీడి వేరే పార్టీలోకి చేరుతున్నారు. జిల్లా అధ్యక్షుడు తీరు నచ్చక పార్టీలో ఉన్నవారు అసహనం వ్యక్తం చేస్తూ ఇతర పార్టీలోకి జంపింగ్ చేసేందుకు సరైన సమయం కోసం వేచి ఉన్నట్లు అవగతం అవుతుంది. తాను చెప్పినట్లే జరగాలని హుకుం జారీ చేస్తూ అందరిని ఇబ్బందుల గురి చేస్తున్నారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

**నియంతతో టిఆర్ఎస్ నత్తనడ**

ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న రేగా కాంతారావు నియంత పోకడలతో జిల్లాలో పార్టీ నత్తనడక నడుస్తున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో పార్టీకి ఎదురైన చేదు అనుభవం ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో సైతం అదే రిఫిట్ కానట్లు కానున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. సీనియర్ నాయకులను నియోజకవర్గాల ఇన్చార్జిలను సైతం లెక్కచేయకుండా తాను చెప్పిందే జరగాలి, తన మాటే అందరు వినాలంటూ హుకుం జారీ చేస్తూ నియంత పోకడలతో పార్టీని జిల్లాలో మరింత భ్రష్టు పట్టించేలా ప్రవర్తిస్తున్నారంటూ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

**రేగా మాట వినకపోతే హుకుం జారీ...**

ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా ఉన్న తన మాట వినకపోతే ఎంతటి వారే గా సరే హుకుం జారీ చేస్తున్నారు అన్ని రకాలుగా ఇబ్బందులు గురి చేస్తూ ఆయా నియోజకవర్గాల ఇన్చార్జిలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి పరిధిలో మండల అధ్యక్షులు నియామకంతో పాటు ఇతర కార్యకలాపాలను కూడా ఒంటెద్దు పోకడలతో నిర్వహించుకున్నట్లు తెలుస్తోంది. ఏదైనా సమాచారం కావాలంటే ఇన్చార్జిలను సంప్రదించకుండా తన అనుచరులను అడిగి తెలుసుకోవడంతో సీనియర్ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మణుగూరులో తన సొంత నియోజకవర్గంలో జరిగిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ఆక్రమించుకొని తమదే అంటూ చెప్పడంతో, బెదిరించడంతో అసలు జిల్లాలో పార్టీకి ఎలాంటి గౌరవం ఉందో తెలుస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**స్థానిక ఎన్నికల పరిశీలకుడికి కూడా తప్పని తిప్పలు...**

స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లాకు నియమించిన పార్టీ ఎన్నికల పరిశీలకుడు కూడా రేగా నియంత పోకడలతో తిప్పలు తప్పడం లేదంటూ కార్యకర్తలు చెప్తున్నారు. అధిష్టాన నిర్ణయాన్ని సైతం తోసిపుచ్చుతూ తాను చెప్పిందే జరగాలని తన మాటే నెగ్గాలంటూ ఎవరినైనా సరే ముప్పు తిప్పలు పడుతున్నట్లు తెలుస్తోంది. రేగా ఆగడాలతో పార్టీ శ్రేణులు సతమతమవుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మునుముందు రోజుల్లో పార్టీ మరింత భ్రష్టు పట్టే అవకాశం ఉన్నట్లు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. నియంత పోకడలతో ఉన్న జిల్లా అధ్యక్షుడిపై యాక్షన్ తీసుకోవాలంటూ అధిష్టానాన్ని కార్యకర్తలు కోరుతున్నారు.

## దండకారణ్యంలో భారీ ఎదురుకాల్పులు

### (మొదటి పేజీ తరువాయి..)

బీజాపూర్ దంతెవాడ జిల్లాల సరిహద్దు అటవి ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు భారీగా ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో 12 మావోయిస్టులు మృతిచెందగా ముగ్గురు డిఆర్జి జవాన్లు మృతిచెందగా మరో ఇద్దరు జవాన్లకు గాయలైయ్యాయి.మావోయిస్టులే లక్షంగా అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన డిఆర్జి ఎస్ టిఎఫ్ సిఆర్పిఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా శోధన ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో హెడ్ కానిస్టేబుల్ మోను వాడాది ( డిఆర్జి ) గొండె దుకారు సోడి రమేష్ ( డిఆర్జి) మృతిచెందగా సోమ్ దేవ్ యాదవ్ తోపాటు మరో జవాన్ గాయాలైయ్యాయని బస్తర్ ఐజి పట్టులింగం సుందర్ రాజ్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.కాల్పుల ప్రదేశంలో 303 రైఫిల్ ఎస్ఎల్ఆర్ రైఫిల్స్ ఇతర ఆయుధ సామాగ్రిని భారీగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందిని మృతదేహాల గుర్తింపు పూర్తి పూర్తికాలేదని శోధన పూర్తి అయ్యాక మరింత సమాచారం చేరవేస్తామని అన్నారు.

## ముగిసిన ఉపసంహరణలు

**పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు ఖరార్**

**నేటి నుంచే అభ్యర్థుల ఇంటింటి ప్రచారం**

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 3(ప్రభాతవార్త)**

రఘునాథపాలెం మండల సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణల ఘట్టం బుధవారంతో ముగిసింది. ఎన్నికల పోరులో బలాబలాలను తేల్చుకునే అభ్యర్థులెవరో తేలింది. మండలంలో 37 పంచాయితీలకు గానూ 5పంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 32పంచాయితీలకు ఈ నెల 11న ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజున ఫలితం వెలువడనుంది. ఇందుకు గానూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు బుధవారం గుర్తులను సైతం కేటాయించారు. కాగా ఎన్నికలు జరిగే మొత్తం 32పంచాయితీలకు గానూ మొత్తం.... మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గుర్తులను చూపుతూ గురువారం నుంచి సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేసుకుంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నం కానున్నారు. ప్రచార పర్వం ప్రారంభం. కానుండటంతో గ్రామాల్లో ఎన్నికల హడావుడి మరింత రెట్టింపు కానుంది. ఉప సంహరణల అనంతరం ఐదు గ్రామ పంచాయితీల నుంచి సర్పంచ్ స్థానానికి ఒకే ఒక నామినేషన్ ఉండటంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా రఘునాథపాలెం పంచాయితీకి గాజుల కృష్ణారావు, రేగులచలక గ్రామానికి యండపల్లి రమాదేవి, రాములుతండా పంచాయితీకి బానోతు వెంకట్రామ్, మల్లేపల్లికి తేజావత్ బద్రి, మంగ్యాతండాకు మాలోతు భార్గవిలు ఏకగ్రీవ సర్పంచ్లుగా ఎన్నికయ్యారు. ఉపసంహరణల సందర్భంగా మండల కేంద్రం రఘునాథనాథపాలెం, కోయచలక గ్రామాల్లోని క్లస్టర్ కేంద్రాలుగా ఉన్న గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద ఉత్కంఠ వాతావరణం నెలకొంది. రఘునాథపాలెం సీఐ యండీ ఉస్మాన్ షరీఫ్, ఎస్సై జీ నరేశ్ ల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కోయచలక పంచాయితీ ఏకగ్రీవం కావాల్సి ఉన్నప్పటికీ అధికార పార్టీకి చెందిన ఒక వార్డు సభ్యుడు అందుబాటులో లేని కారణంగా నిలిచిపోయింది. ఏకగ్రీవ ఒప్పందానికి అధికార పార్టీ కట్టుబడి ఉండకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికలకు వెళ్తామంటూ కేంద్రం నుంచి నిష్క్రమించారు. దీంతో అక్కడ ఎలక్షన్ అనివార్యమైంది.

## కిష్టారంవద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### (మొదటి పేజీ తరువాయి..)

మృతిచెందగా మరో ఇద్దరూ వ్యక్తులు తీవ్ర గాయాలై విషమంగా ఉంటంతో చికిత్స నిమిత్తంఖమ్మం తరలించారు. అతివేగంగా, నిద్రమత్తుతో కారు నడపడం వల్ల డివైడర్ను ఢీ కొట్టి పల్టీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు యువకుల్లో ముగ్గురు యువకులు 50 మీటర్ల దూరంలో శవాలుగా పడి ఉన్నారు. మరో ఇద్దరూ తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. చనిపోయిన వారు ఇద్దరు విద్యార్థులు కాగా, కారులో ప్రయాణించేవారు అందరూ మైనర్లు గాని స్థానికులు పేర్కొంటున్నారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహబూబ్నగర్ గ్రామానికి చెందిన ఎస్ డి సాజిద్ (18) సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి చెందిన సిద్దేసి జాయ్ (16) మర్స కట్ల శశివర్ధన్ (12) లతోపాటు అన్నపురెడ్డిపల్లి మండలం కి చెందిన తలారి అజయ్, చంద్రుగొండ మండలానికి చెందిన షేక్ ఇమ్రాన్ లు కారులో వి ఎం బంజర్ వైపు నుంచి సత్తుపల్లి వస్తుండగా కిష్టారం గ్రామ సమీప అంబేద్కర్ నగర్ కాలనీ సమీపంలో రాగానే డివైడర్ను వేగంగా వచ్చి కారు ఢీకొనడంతో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ఎస్డి సాజిద్, సిద్దేసి జాయ్, మర్స కట్ల శశివర్ధన లు అక్కడక్కడే మృతి చెందారు. అతివేగంగా కారు వచ్చి డివైడర్నుఢీకొట్టటం దంతో కారు నుజ్జునుజ్జు కాగా ఈ మృతదేహాలు సైతం 50 మీటర్ల దూరంలో చల్లాచెదురుగా పడి ఉన్నాయి. కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు తలారి అజయ్, షేక్ ఇమ్రాన్ లకు తీవ్ర గాయాలయి పరిస్థితి విషమించటంతో వీరిని మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలియటంతో 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి వచ్చి తీవ్ర గాయాలైన ఇద్దరు యువకుల్ని చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం రిఫర్ చేయగా, చనిపోయిన మృతదేహాలను సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి పీఎం కొరకు తరలించారు. సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన ఏసిపి....మండల పరిధిలోని కిష్టారం సమీప అంబేద్కర్ నగర్ వద్ద బుధవారం తెల్లవారుజామున కారు అతివేగంగా వచ్చి డివైడర్ను ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదం సంఘటన తెలుసుకున్న కల్లూరు ఏసిపి వసుందర యాదవ్, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి లతోపాటు సిబ్బంది ప్రమాదం జరిగిన ప్రదేశంకు వచ్చి ప్రమాదం తీరును పరిశీలించారు. మృతి చెందిన యువకుల మృతదేహాలను ఏరియా ఆసుపత్రిలో ఉండగా స్వయంగా ఏసిపి వసుంధర యాదవ్ వెళ్లి ఎక్కడెక్కడ దెబ్బలు తగిలాయి అనేది ఆమె పరిశీలించారు. ప్రమాదం జరిగిన సంఘటనపై సీఐ తుమ్మలపల్లి శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

## ఎంపిడిఓ కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు

తల్లాడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త





తల్లాడ గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయల వద్ద నామినేషన్ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలోకి వాహనాలను అనుమతించవద్దని తహసీల్దార్, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రానికి అభ్యర్థులు హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నామినేషన్ కు హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలిగించ వద్దని కూడా కోరారు. మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే గేటు వద్ద ట్రాక్టర్ ఏర్పాటు చేయమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సన్యాసయ్య, తహసీల్దార్ టి. కరుణాకర్ రెడ్డి. ఎంపిడిఓ ఏనుగు సురేష్ బాబు, తల్లాడ ఈవో ఎన్ యు ఏం వి కృష్ణా రావు, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

### పటిష్ట బందోబస్తు...

తల్లాడ మేజర్ పంచాయతీ తో పాటు మరో రెండు పంచాయతీ లకు నామినేషన్ ల ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో తల్లాడ ఎస్సై ఎన్. వెంకట కృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల పరిషత్ కార్యాలయం గేటు వద్ద సిబ్బందిని నియమించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ స్పెషల్ బ్యాంక్ అధికారులు కూడా కార్యక్రమంలో కీలకంగా మారారు.

## సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన మంగ్య నాయక్

కారేపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త

సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుగులోతు మంగ్య నాయక్ బుధవారం నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. గతంలో మంగ్యా నాయక్ భార్య పద్మ మంగ్య నాయక్ ఐదు సంవత్సరాలుగా సర్పంచి పదవి బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగ్య నాయక్ మాట్లాడుతూ నేడు గ్రామపంచాయతీలో పూర్తిచేసిన అభివృద్ధి పనులే మార్గదర్శకమన్నారు. పంచాయతీలో అభివృద్ధి పనులకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గతంలో నిలిచిపోయిన పెండింగ్ సమస్యలను పూర్తి చేస్తానని వివరించారు. ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు పద్మ మంగ్యా నాయక్ కే నాగేశ్వరరావు వీరు రమేష్ నవీన్ టి శ్రీను శివాజీ తిరుపతి జీవన్ హనుమంతు అనూష తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సీఈవో



కారేపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త

స్థానిక సంస్థలకు సంబంధించి మూడవ విడత ఎన్నికల్లో భాగంగా బుధవారం గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన కేంద్రాలను జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీక్ష రైనా సందర్శించారు. సింగరేణి భాగ్యనగర్ తండా సీతారాంపురం కోమట్ల గూడెం గ్రామపంచాయతీలను పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారు లతో నామినేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అని అడిగి తెలుసుకొని వారికి తగు సూచనలు సలహాలు అందజేశారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఆయా కేంద్రాల సమాచారాన్ని అధికారులకు తెలియ పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోపి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి ఊట్కూరు పాలకవర్గం ఏకగ్రీవం

కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

ఊట్కూరు గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఏకగ్రీ వంగా ఎన్నికైంది. సర్పంచ్ గా ఈసం హనుమంతరావు, ఉప సర్పంచ్ గా కర్నా టి రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. పాలకవర్గం ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజలకు వారు ధన్య వాదాలు తెలియజేశారు. కాగా తొలిసారి ఊటుకూరు పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్ని కావడం జరిగింది. గ్రామ సమగ్ర అభివృద్ధి, సుపరిపాలన, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం కొరకు గ్రామస్తులు, అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటి పైకి వచ్చి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగేందు కు విశేష కృషి చేయడం జరిగింది.

## అమ్మ ఆకలి తీరిస్తే..చెట్లు అలసటనిస్తాయి.

ఏన్కూరు, డిసెంబర్ 03, ప్రభాతవార్త



:అమ్మ ఆకలి తీరిస్తే..చెట్లు అలసటనిస్తాయని యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం రా ష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెడిసినల్ ప్లాంటేషన్..జనరల్ ప్లాంటేషన్.. కంపోస్ట్ ఫిట్..గ్రౌండ్ వాటర్ హార్వెస్టింగ్..కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలను ఆయన నాటారు. ఈ సందర్భంగా యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం రా ష్ట్ర కోఆర్డినేటర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ..వీటి వీటి యొక్క ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. మానవాళి అవస రాల కారణంగా పర్యా వరణము దెబ్బతింటుందని..భవిష్యత్తుతరాలకు మం చి పర్యావరణాన్ని అందించాలంటే..పర్యావరణాన్ని పరిరక్షించాలని..పర్యావ రణాన్ని పరిరక్షించాలంటే ప్రధానంగా మొక్కలు నాటి..పరిరక్షణకు ప్రతి ఒక్క రూ ఇప్పటి నుంచే నడుం బిగించి మొక్కలు నాటి అవి చెట్లుగా ఎదిగేంత వ రకు వాటిని సంరక్షించాలని అన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప ర్యావరణ పై అవగాహన కల్పించి రానున్న బావి తరాల వారికి ఆక్సిజన్ కొర త లేకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆక్సిజన్ కొరత లేకుండా..ప్రభుత్వ..ప్రైవేటు..పబ్లిక్ సెక్టార్ ప్రదేశా లలో మొక్కలు నాటాలని ఆయన కోరారు. ఈరోజు మనం నాటే మొక్కలు రాబోయే భావితరాల వారికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అ న్నారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ వాసవి దేవి, ఉపాధ్యా యులు రాఘవరావు, ఉపాధ్యాయురాలు కస్తూరి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పోటీలు విజేతలకు బహుమతులు ప్రధానం

కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:



దివ్యాంగులు అధైర్య పడద్దని ఆత్మవిశ్వా సంతో అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధు సూదన్, ఎంఈవో జి.వెంకట్ పిలుపు ని చ్చారు. కామేపల్లి మండలం కొత్త లింగాల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వివిధ పోటీలను నిర్వహించారు. విజేత లుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వారు మా ట్లాడారు. దివ్యాంగులు, విద్యార్థులు ప్రభు త్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి అనిత, శైలజ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు శివ, అరుణ, యుపిఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ చిప్పులతో మోసాలకు పాల్పడే ఇద్దరు అరెస్ట్ వారి వద్ద నుండి చిప్పులు, కాటా లు సీజ్ ఏసిపి వసుంధర యాదవ్ వెల్లడి

తల్లాడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త



నకిలీ చిప్పులను పెట్టి రైతుల పత్తిని ఎలెక్ట్రానిక్ కాటా ల ద్వారా మోసాలకు పాల్పడే ఇద్దరు ఆర్గనైజర్ ల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సత్తుపల్లి ఏసీపీ వసుంధర యాదవ్ వెల్లడించారు. ఇటీవల తల్లాడ లో పత్తి కొనుగోలు చేసే సమయంలో నకిలీ చిప్పును అమర్చి రిమోట్ ద్వారా రైతులను మోసం చేసిన సంఘటన పై ఎస్సై హైదరాబాద్ కు చెందిన వగిలిశెట్టి శంకర్, జంపాల కోటేశ్వర రావు లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని వెల్లడించారు. అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ కాటా లు సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేయడం తో పాటు వారి వద్ద నుండి 5 మదర్ బోర్డు లు , 4 చిప్పులు, 2 కాటా లు, ఎక్విప్మెంట్ లను స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగింది అని వెల్లడించారు.

## తల్లాడ మండలంలో 12 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు



## భారీ ర్యాలీతో పినపాక లో గుర్రం నామినేషన్

తల్లాడ, డిసెంబర్ 03, ప్రభాతవా ర్త

మూడో దశ గ్రామ పంచాయతీ లకు ఎన్నికల కు సంబంధించి బుధవారం తల్లాడ మండలంలో 12 మంది పంచాయతీ సర్పంచ్ లకు 52 మంది వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలో 7 గ్రామ పంచాయతీ లు ఉండగా 15 పంచాయతీ లకు పైగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య పోటీ రసవత్తరంగా సాగే పరిస్థితి కనిపిస్తుంది. పినపాక లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ రావు తన సతీమణి తో కలిసి భారీ ర్యాలీగా తరలివచ్చారు.

In the Court of the III Addl. Civil Judge(Senior Division)at Vijayawada. E.A.No.23 of 2025 in E.P. No. 61 of 2019 in O.S.No. 107of 2008

Between :
Bandreddy Poornima @ Pagadala Poornima, represented by her GPA .... Decree holder
And
Namburi Sakunthala and two others ... Judgment Debtors.

**Respondent No.3**: Vatchavai Vara Lakshmi, W/o Seetharama Raju, Opp. To High School, Palavancha, Khammam Dist.

Please take notice that the above petition is filed against you and the same is posted on 19.12.2025 for your appearance. Therefore you are hereby directed to appear on 19.12.2025 at 10:30 AM either in Person or through your Advocate before the Hon'ble Court and in default the matter will be decided exparte.

(By Order of the Hon'ble Court)

**MD. HAYAD, B.Com., B.L., Advocate**
#41-9-18, L.R.K. Towers, SF2, 2nd Floor, Ramalayam Street, Naidupet, Krishnalanka, VIJAYAWADA-13.

## సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

దుమ్ముగూడెం. ప్రభాతవార్త.

దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్టీ బాలుర వసతి గృహం వద్ద దుమ్ముగూడెం సిఐ టి వెంకటప్పయ్య ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



కల్పించారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు కలిసి పని చేద్దాం సైబర్ ఫ్రాడ్ కు ఫుల్ స్టాప్ పెడదాం అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు



ఎక్కువవుతున్నాయని దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు తెలిపారు అలాగే తమ కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు కూడా సైబర్ నేరాల గురించి తెలపాలని ఆయన విద్యార్థులకు తెలిపారు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అవగాహన కలిగి తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీస్ సిబ్బంది హాస్టల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## దుమ్ముగూడెం లో ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

దుమ్ముగూడెం .ప్రభాతవార్త.

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్న తరుణంలో ఐదు గ్రామపంచాయతీల సర్పంచ్







అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు దుమ్ముగూడెం మండలంలో 37 గ్రామపంచాయతీలు ఉండగా అందులో ఐదు గ్రామపంచాయతీల కు ఒక్కొక్కరే నామినేషన్ వేశారు దీంతో ఐదు గ్రామపంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామపంచాయతీ పెథి చిన్నక్క కోయనరసాపురం కొర్సా అర్జున్ గంగోలు మడకం రోజా కమలాపురం సరియం ధనలక్ష్మి దబ్బనూతల కొత్తూరు కట్టం నాగరాజు సర్పంచ్ స్థానానికి ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో వారి ఎన్నిక లాంఛనప్రాయమే ఇదిలా ఉండగా మిగిలిన 32 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు ఈనెల 11న ఎన్నికలు జరగనున్నాయి గ్రామపంచాయతీలలో అలాగే వార్డు మెంబర్లకు కూడా ఎన్నికలు జరగనున్నాయి అందుకు తగ్గట్టు అధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు దుమ్ముగూడెం మండలంలో విచిత్రమైన పొత్తులతో అభ్యర్థులు తమ భవిష్యత్తును నిర్ణయించుకోనున్నారు కొన్నిచోట్ల సిపిఎం బిఆర్ఎస్ పొత్తులో ఉండగా మరికొన్ని చోట్ల వేరువేరుగా పోటీలో తమ అభ్యర్థులను నిలబెట్టారు అలాగే కాంగ్రెస్ సిపిఐ మద్దతుతో తమ అభ్యర్థులను పోటీలో నిలబెట్టాయి దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఎన్నిక హోరా హోరీగా జరగనుంది

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన లక్ష్మీ నగరం ఆశ్రమ హైస్కూల్లో ప్రత్యేక ఉపాధ్యాయులు సతీష్, బాబురావు, రాగిణిల ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దుమ్ముగూడెం మండల విద్యాధికారి సున్నం సమ్మయ్య, తహసిల్దార్ అశోక్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ... దివ్యాంగ చిన్నారులు వారికి సంబంధించిన ప్రభుత్వం అందించే అన్ని రకాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా భవిత కేంద్రంలో చిన్నారులు విద్యను ఫిజియోథెరపీ స్పీచ్ థెరపీ కార్యక్రమాలను



ఉపయోగించుకోవాలని, ఈ సందర్భంగా దివ్యాంగులు ఎవరికి తక్కువ కాదని, అందరితో సమానంగా అన్ని అవకాశాలు అందుకోవాలని తెలియజేశారు. తదనంతరం విద్యార్థులతో కలిసి క్రీడా పోటీల్లో పాల్గొని చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.సావిత్రి వర్తశాల ఇన్చార్జి హెచ్ యం ప్రభాకర్, ప్రత్యేక ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ప్రచారాలు షురూ

**5 గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం**

**మిగిలిన 13 గ్రామ పంచాయితీలో 46 మంది సర్పంచ్ అభ్యర్థుల పోటీ 18 గ్రామ పంచాయితీలో 309 మంది వార్డు అభ్యర్థులు పోటీ**

బూర్గంపహాడ్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని 18 గ్రామ పంచాయితీలలో ఎన్నికల ప్రచారాలు షురూ అయ్యాయి. బుధవారం ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా మండలంలో 5 గ్రామ పంచాయితీల సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని 18 గ్రామ పంచాయితీలకు గాను 104 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లను దాఖలు చేశారు. కాగా ఉపసంహరణలో భాగంగా 53 మంది సర్పంచ్ అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో మిగిలిన 13 గ్రామ పంచాయితీలకు 46 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న వారు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయితీలలో గల వార్డులకు 484 మంది వార్డు సభ్యులుగా తమ నామినేషన్లను వేశారు. కాగా ఉపసంహరణలో భాగంగా 108 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో మండలంలోని పలు పంచాయితీలకు చెందిన 57 వార్డులు ఏకగ్రీవంగా అయ్యాయి. కాగా 309 మంది వార్డు సభ్యులుగా పోటీలో ఉన్నారు. మండలంలో కృష్ణసాగర్ సర్పంచ్ గా తాటి వాణి, లక్ష్మీపురం సర్పంచ్ గా బాదం వెంకటేశ్వర్లు, నకిరిపేట సర్పంచ్ గా శర్సా నాగమణి, మోరంపల్లిబంజర్ సర్పంచ్ గా బొర్రా సుభద్ర, పినపాక పట్టీనగర్ సర్పంచ్ గా బానోత్ పద్మ లు ఎన్నికయ్యారు. ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో పంచాయితీ ఎన్నికల్లో పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు అభ్యర్థులకు గుర్తులకు కేటాయించారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల్లో ప్రచార ఊపు అందుకోనుంది.







ఈ ప్రచారాలతో అభ్యర్థులుగా పోటీలో ఉన్న వారు తమ భవితవ్యాన్ని ఓటర్లు తేల్చనున్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలపై సిబ్బందికి శిక్షణ

దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::

రానున్న స్థానిక సంస్థలు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మండల పరిధిలోని గంగోలు గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. 296 మంది సిబ్బందికి శిక్షణ కల్పించారు. ఈ నెల 11వ తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే పీవోలు 10వ తేదీనే అది కేటాయించిన మండలాల్లో డిస్ట్రిబ్యూషన్‌కు వెళ్లి మెటీరియల్‌ను తీసుకోవాలని, పోలింగ్ బూత్‌లకు ప్రభుత్వం కేటాయించిన బస్సులోనే వెళ్లాలని, అలాగే బ్యాలెట్ బాక్స్ పనితీరు, బ్యాలెట్ పేపర్లు, పేపర్ షీల్లు, బ్యాలెట్ అకౌంట్ షీట్లు, పీవో డైరీ, తదితర అంశాలపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో వివేకరామ్, ఎంపీవో వీరారెడ్డి, ఎంఈవో సున్నం సమ్మయ్య, రిసోర్స్ పర్సన్, టీ.సాయికృష్ణ, ఏ.జే.ప్రభాకర్, రత్నాకర్, వేముల శ్రీనుతో పాటు, పలువురు పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.







## నాగినేనిప్రోలురెడ్డిపాలెంలో త్రిముఖ పోటీ

బూర్గంపహాడ్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

నాగినేనిప్రోలురెడ్డిపాలెంలో గ్రామ పంచాయితీలో నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారం తో ముగియడంతో సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన పూజారి రజిత, బానోత్ సరోజ, బానోత్ రాజీలు పోటీలో ఉంటున్నారని తేలడంతో త్రిముఖ పోటీ తప్పదని తెలిపోయింది.



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పూజారి రజితను ప్రకటించడంతో ఇప్పటికే గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బానోత్ సరోజ గతంలో ఒక సారి సర్పంచ్ గా పని చేసిన అనుభవంతో ప్రచారం ముమ్మరం చేశారు. అదే విధంగా బూసిరెడ్డి శంకర్ రెడ్డి అభ్యర్థిగా బరిలోకి దిగిన బానోత్ రాజీ కూడా ప్రచారం ప్రారంభించారు. ఈమెకు గ్రామంలోనే మరొక వర్గం కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.కాగ ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న ఎన్నికల్లో గ్రామ ఓటర్లు గెలుపును నిర్ణయించనున్నారు.

## బూర్గంపహాడ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా కేసు పాక వెంకటరమణ

బూర్గంపహాడ్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

బూర్గం పహాడ్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కేసు పాక వెంకటరమణను పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు సర్పంచ్ అభ్యర్థి గా కేసుపాకవెంకటరమణ బుధవారం తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తాను బరిలో నిలుస్తున్నానని ఈ మేరకు ఆయన పేర్కొన్నారు గత పది సంవత్సరాలలో పార్టీ చేసిన అభివృద్ధి పనుల ను దృష్టిలో పెట్టుకొని తనను గెలిపించాలని కోరారు.

## సర్పంచ్ బరిలో ఐదుగురు అభ్యర్థులు

**-గుర్తులు కేటాయించిన ఎన్నికల అధికారులు**

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో ఐదుగురు నిలవనున్నారు. సర్పంచ్ అభ్యర్థిత్వానికై మొత్తం 9 మంది ఆశావాహులు నామినేషన్‌లను దాఖలు చేయగా అందులో నలుగురు ఆశావహులు తమ నామినేషన్‌లను వెనక్కి తీసుకున్నారు. కాగా బరిలో నిలుచున్న వారిలో బాణావత్ హరిశ్చంద్రనాయక్, మానె రామకృష్ణ, పూనెం ప్రదీప్‌కుమార్, పూనెం కృష్ణ, కొమరం కృష్ణవేణి ఉన్నారు. కాగా వీరికి ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించారు. హరిశ్చంద్రనాయక్‌కు ఫుట్‌బాల్, మానె రామకృష్ణకు లేడీ పర్సు, పూనెం ప్రదీప్‌కుమార్‌కు బ్యాట్, పూనెం కృష్ణకు కత్తెర, కొమరం కృష్ణవేణికి ఉంగరం గుర్తులను కేటాయించినట్లు ఎన్నికల అధికారులు బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

## నాటు బాంబును కొరికి కుక్క మృతి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

*కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):*

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై



ఉల్లిగడ్డ ఆకారంలోని నాటు బాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు. నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనలో మరే విధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించారు. కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

## మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం...

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):*

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్



అభ్యర్థిగా ఎర్రబడి నిర్మల నామినేషన్ దాఖలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్రావు, మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, మైనారిటీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ సర్పంచ్ కోరం చంద్రశేఖర్, తాడురి రజాక్, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, చిర్రా వెంకన్న, గోనె సురేష్, రేణుక, ఎర్రబడి శీను తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల తొలిరోజు సర్పంచ్ 7, వార్డులకు 11 నామినేషన్లు ..

### కేంద్రాలను సందర్శించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఎంపీడీవో అజయ్

*జూలూరుపాడు, (ప్రభాతవార్త, డిసెంబర్ 3 :*

గ్రామ పంచాయతీలకు మూడవ విడత ఎన్నికల్లో భాగంగా బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. మొత్తం 24 గ్రామపంచాయతీలు 198 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, కోర్టు ఆదేశాల మేరకు జూలూరుపాడు గ్రామపంచాయతీ ఎన్నిక నిలిచిపోయింది. మిగిలిన 23 గ్రామపంచాయతీలు, 188 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. నామినేషన్ల స్వీకరణ కోసం జూలూరుపాడు, పడమట నర్సాపురం, కొమ్ముగూడెం, కాకర్ల, గుండెపుడి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సందర్భంగా ఎన్నికల అధికారి, ఎంపీడీవో అజయ్, జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, మండల పంచాయతీల అధికారి తులసీరామ్, సూపరింటెండెంట్ రవి సందర్శించారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లతో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలను తీసుకున్నారు. మండలంలో సర్పంచ్ స్థానాలకు 7 నామినేషన్లు, వార్డు మెంబర్లకు 11 నామినేషన్లు అభ్యర్థులు నుండి స్వీకరించారు. సర్పంచ్ స్థానాలకు సూరారం గ్రామపంచాయతీ నుంచి 1, సాయిరాంతండానుంచి రెండు, నల్లబండబోడు నుంచి ఒకటి, మాచినేనిపేట నుంచి ఒకటి, గురువాగుతండా నుంచి 1, గాంధీనగర్ నుంచి 1 నామినేషన్ దాఖలైంది. అదేవిధంగా వార్డు మెంబర్ స్థానానికి కాకర్ల గ్రామపంచాయతీ నుంచి 1, మాచినేనిపేట నుంచి 6, నల్లబండబోడు నుంచి 2, పాపకొల్లు నుంచి 2 నామినేషన్లు దాఖలయ్యాయి.



## సింగరేణిలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### విజేతలకు బహుమతులు అందజేసిన ఏరియా జీఎం

*రుద్రంపూర్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):*

సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఆర్సిఓఏ క్లబ్ బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ సంయుక్తముగా దివ్యాంగులకు ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు, విశిష్ట అతిథిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, గౌరవ అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి.మధుర వాణి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... మన సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో భాగముగా మనం కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాలు సంయుక్తముగా ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని, సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది ఈ వేడుకలకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కేటాయిస్తున్నది అని తెలిపారు. "సురక్షితమైన సమగ్రమైన సమాజం లో



దివ్యాంగులను భాగస్వామ్యం చేయటం" అనే నినాదం తో ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నాం అని, వారి హక్కుల గురించి మరియు సమాజం లో వారిని కూడా భాగస్వామ్యం చేయటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని కోరారు. మంచిగా ఉన్న పిల్లలనే చూడటం కష్టం గా ఉన్న ఈ రోజులలో దివ్యాంగులైన పిల్లల కొరకు చాలా ఓపికగా సేవా దృక్పథం తో పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటువంటి శాంతి వెల్ఫేర్ స్కూల్ నిర్వాహకులను మరియు గౌతమి దివ్యాంగుల స్కూల్ వారిని అభినందించారు. అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజిఎం(పర్సనల్) జివి మోహన్ రావు, డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, డివై. పిఎం లు జి.హరీష్, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఒ లు ఎం.మురళి, ఎన్.సుజ్ఞాన్, శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్ ప్రిన్సిపల్ క్రిసోలైట్, గౌతమి దివ్యాంగుల స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, ఉపాధ్యాయులు, 40 మంది దివ్యాంగులు, సేవా కొఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీలు అనిత, సేవా సభ్యులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ చేసిన డిఎస్పీ...

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):*

కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్లోని చుంచుపల్లి సర్కిల్ ఆఫీస్ను బుధవారం రాత్రి తనిఖీ చేసారు. సర్కిల్ ఆఫీసులో ఉన్నటువంటి అన్ని రికార్డులను, కేసులను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ ఎస్సైలు రమణారెడ్డి, రవి, రమాదేవి పాల్గొన్నారు.






## ముగిసిన నామినేషన్ల పరిశీలన పర్వం

## మండల వ్యాప్తంగా 462 నామినేషన్లు దాఖలు

### ఉపసంహరణకు ఈనెల 6 చివరి తేది

### జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్

*చంద్రుగొండ (ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండో విడత నామినేషన్ల పరిశీలన పర్వం ముగిసింది. చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామ పంచాయతీల్లో మంగళవారం అర్ధరాత్రి వరకు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. బుధవారం ఉదయం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్వీకరించిన నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించి పోటీలో ఉండే అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. చంద్రుగొండ గ్రామ పంచాయతీకి ఆరుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 48 మంది వార్డు సభ్యులుగా, బెండలపాడు ఐదుగురు



సర్పంచ్ అభ్యర్థులుగా 34 మంది వార్డు సభ్యులుగా, దామరచర్ల నలుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 21 మంది వార్డు సభ్యులుగా, గానుగపాడు ఐదుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 28 మంది వార్డు సభ్యులుగా, గుర్రం గూడెం ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులుగా 22 మంది వార్డు సభ్యులుగా, మద్దుకూరు ఐదుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 28 మంది వార్డు సభ్యులుగా, మంగయ్య బంజర ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులుగా 16 మంది వార్డు సభ్యులుగా, పోకలగూడెం ఏడుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 22 మంది వార్డు సభ్యులుగా, రావికంపాడు ఆరుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 38 మంది వార్డు సభ్యులుగా, రేపల్లెవాడ నలుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 16 మంది వార్డు సభ్యులుగా, సీతాయిగూడెం 9 మంది సర్పంచ్ అభ్యర్థులుగా 32 మంది వార్డు సభ్యులుగా, తిప్పనపల్లి ఏడుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 27 మంది వార్డు సభ్యులుగా, తుంగారం ఆరుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 35 మంది వార్డు సభ్యులుగా, వెంకట తండా ఐదుగురు సర్పంచ్ అభ్యర్థులుగా 21 మంది వార్డు సభ్యులుగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్ తెలిపారు. వచ్చిన నామినేషన్లు అన్నిటిని ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నోటీస్ బోర్డ్ లో అభ్యర్థుల పేర్లను ప్రకటించడం జరిగిందన్నారు. మొత్తం 14 గ్రామ పంచాయతీలకు 74 సర్పంచ్ అభ్యర్థులు, 388 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నారని తెలిపారు. అలాగే ఈనెల ఆరవ తేదీ వరకు ఉపసంహరణకు గడువు ఉన్నట్లు తెలిపారు. ఆరవ తేదీ సాయంత్రం బరిలో ఉండే అభ్యర్థుల పేర్లను ప్రకటించడం జరుగుతుందన్నారు.



## జూలూరుపాడు జడ్పీహెచ్ఎస్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

*జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 3:*

జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి పూరేటి అజయ్ హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నరసయ్య, దివ్యాంగ



బాలబాలికలు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పూరేటి అజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఎటువంటి ఆటంకాలు లేకుండా సకాలంలో దివ్యాంగులకు అన్ని రకాల పనులు చేసి పెట్టేందుకు వ్యవస్థ సిద్ధంగా ఉందని, ఎవరూ అధైర్యపడద్దని తెలిపారు. దివ్యాంగులు వారి యొక్క విద్యాభ్యాసం వంటి విషయాలలో ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పించిందని దివ్యాంగ బాలబాలికల యొక్క తల్లిదండ్రులు నిరుత్సాహ పడకుండా పిల్లల యొక్క సంపూర్ణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జూలూరుపాడు ఉన్నత పాఠశాల, మాచినేనిపేట పాఠశాలలోని స్పెషల్ ఎడ్యుకేటర్లు, మండలంలో ఇద్దరు ఐఆర్పీలు పిల్లల అవసరాలను తీర్చడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, వీరి సేవలను వినియోగించుకోవాలని కోరారు. వారంలో సోమవారం, బుధవారం నాడు ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు స్థానిక జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని దివ్యాంగ బాలబాలికల గుర్తింపు, వారి అవసరాలు తీర్చడం, సకాలంలో సమాచారం అందించి సదరం సర్టిఫికెట్లు మరియు సహాయ ఉపకరణాలు పొందే విధంగా కృషి చేస్తున్న ఐఇఆర్పీలు సాంబశివరావు, శ్రీనివాస్ లను అభినందించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన దివ్యాంగ బాలబాలికలు అందరికీ అండర్ 14 అండర్ 17 విభాగాల్లో రన్నింగ్, మ్యూజికల్ చైర్, క్యారమ్స్, చెస్ పలు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.

## ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్“ తో సైబర్ నేరాల నియంత్ర

**అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం...**

**సైబర్ నేరాల బారిన పడకుండా చేయడమే పోలీసుల ప్రధాన లక్ష్యం పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

*కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంచేందుకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు, జిల్లా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు, ఇతర పోలీస్ అధికారుల సమక్షంలో సైబర్ నేరాల నివారణ కొరకు రూపొందించిన “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్“ పోస్టర్లను జిల్లా ఎస్పీ విడుదల చేశారు. 06 వారాల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సైబర్ నేరాల నివారణ అవగాహన కార్యక్రమాల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల అధికారులు, సీఐలు, డీఎస్పీలు “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్“ పేరుతో సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్, సిఐ జితేందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ సీహెచ్.శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్సైలు రాజమోళి, శ్రీను లు పాల్గొన్నారు.



## ఓటు హక్కు అమూల్యమైనది, సద్వినియోగం చేసుకోవాలి..

**కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహామాన్**

*జూలూరుపాడు, ప్రభాతవార్త,*

డిసెంబర్ 3:ఓటు హక్కు అమూల్యమైనదని, ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు వేయాలని, దేశ పౌరులుగా ఎన్నికల్లో ఓటు హక్కుని వినియోగించుకోవడం మన బాధ్యత అని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహామాన్ అన్నారు. గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో మండల



పరిధిలోని పాపకొల్లు గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంతటి వారైనా ఎన్నికల నియమావళిని విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని నియామక పత్రం అందుకున్న డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న

*కొత్తగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

జిల్లాలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా అందరితో కలిసి కృషి చేస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితర నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నూతనంగా నియమితులైన భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న కు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ లు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవిప్రసన్న మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతం, ఏఐసీసీ కార్యక్రమాల అమలు, రాష్ట్రవ్యాప్త కాంగ్రెస్ కార్యక్రమాలు తదితర కీలక అంశాలపై విస్తృత చర్చ చేసినట్టు తెలిపారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీని గ్రామమండల స్థాయిలో మరింత బలపరుచుకునే ప్రణాళికలను ఈ సమావేశంలో ఖరారు చేసినట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు



రూపొందించబోతున్నట్లు ఆమె తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలు

**దివ్యాంగులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలి**

**మండల విద్యాధికారి మహంకాళి సత్యనారాయణ**

*చంద్రుగొండ ప్రభాతవార్త*

దివ్యాంగులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని మండల



విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం ప్రాథమిక పాఠశాలలో మండల ఐఈ కోఆర్డినేటర్ యస్ శుభాకర్, ప్రత్యేక ఉపాధ్యాయులు సిహెచ్ సురేష్, రంజిత్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చంద్రుగొండ మండల విద్యాధికారి మహంకాళి సత్యనారాయణ, పాల్గొని మాట్లాడుతూ... దివ్యాంగ చిన్నారులు వారికి సంబంధించి ప్రభుత్వం అందించే అన్ని రకాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా భవితా కేంద్రంలో చిన్నారులు విద్యతో పాటు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు ఏ విషయం లోనూ తక్కువ కాదని, అందరితో సమానంగా అన్ని అవకాశాలు అందుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి క్రీడా పోటీల్లో పాల్గొని చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్.ఎం. కాత్యాయిని, చంద్రుగొండ సిడిపిఓ సూపర్వైజర్ డి.రాణి, కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్. యం. వాజీద్, పోకలగూడెం కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్.యం నాగేశ్వరరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామక్రిష్ణ, రమేష్, కోటేశ్వర రావు, శంకర్ లు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు, ఫిజియోథెరపీ కన్సల్టెంట్ సుమయ తబస్సుమ్, పిటిఐ ఎర్రబాబు, ప్రీ స్కూల్ ఇన్స్టక్టర్. శిరీష, దివ్యాంగ పిల్లలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందం**

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

దివ్యాంగులకు అంగవైకల్యం అడ్డు కాదని, ఆత్మ న్యూనత భావాన్ని పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగ బాబు క్యాంపు, కొత్తగూడెంలో ఉన్న భవిత సెంటర్ లో బుధవారం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి మాట్లాడుతు అంగవైకల్యాన్ని జయించి చాలామంది దివ్యాంగులు అనేక రంగాలలో విజేతలుగా రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి శ్రీమతి నాగలక్ష్మి, జిల్లా సెక్రటరియల్ ఆఫీసర్స్ సైదులు, నాగరాజ్ శేఖర్, సతీష్, మండల



విద్యాశాఖ అధికారి బాలాజీ, సిద్దయ్య, సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నాగలక్ష్మి పాఠశాల కమిటీ చైర్మన్ సౌజన్యం దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోనకల్ కాంగ్రెస్ లో భారీ చేరిక

### సొంతగూటికి "మాజీ సొసైటీ అధ్యక్షుడు"

### గతం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం

బోనకల్, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న నరసింహా గౌడ్ కాంగ్రెస్ కండువాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో బోనకల్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సొంతగూటికి చేరారు. గతంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్ లో పనిచేసిన యార్లగడ్డ చిన్న నరసింహా పార్టీలో చురుకుగా పాల్గొంటూ భట్టి విక్రమార్కకు బోనకల్ లో ప్రధాన అనుచరులుగా ఉన్నారు . గతంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అదేవిధంగా గ్రామ సొసైటీ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. కానీ కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో సొంత గూటిని వదిలిన యార్లగడ్డ చిన్న నరసింహా తిరిగి మరల కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల తన ఆనందాన్ని



వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, గాలి దుర్గారావు, పాసంగులపాటి కోటేశ్వరరావు,చావా వెంకటేశ్వరరావు, పోటు వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలు,

బోనకల్, ప్రభాత వార్త

:ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రం లో దివ్యంగా పిల్లలలు ఆటలు,పాటలు పోటీ లు నిర్వహించి వారికి ప్రోత్సాహకాలు అందజేయుట జరిగింది, ఈ కార్యక్రమానికి పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి శ్రీ విజయభాస్కర్ రెడ్డి ,మండల విద్యాశాఖాధికారి శ్రీ దామాల పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగుల సౌకర్యార్థం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, వారి పట్ల అధికారులు నిబద్ధతగా పనిచేయాలని అదేవిధంగా మానసికంగా, శారీరకంగా అంగవైకల్యం ఉన్న



వారు ఆత్మవిశ్వాసంతో విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఈ.ఆర్. పి రాణి ,స్పెషల్ ఎడ్యుకేటర్ ప్రశాంతి , కేర్ గివర్ పద్మ మండల సిబ్బంది దివ్యంగా పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మధిర




## సాక్షిస్పెల్ బీ సెమీ ఫైనల్స్ కి సెలెక్ట్ అయిన , షైన్ హై స్కూల్ విద్యార్థిని బి.రక్షిత.

బోనకల్, ప్రభాతవార్త

ఈ నెల 23వ తారీకు సాక్షి స్పెల్ బీ వాళ్ళు నిర్వహించిన ఎగ్జామ్ లో రక్షిత తన ప్రతిభ చాటుకుని, సెమీ ఫైనల్స్ కి సెలెక్ట్ అయ్యింది.. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ రక్షిత ని మరియు ఆమె తల్లిదండ్రులని అభినందించారు... సాక్షి టీం కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.. ఈ కార్యక్రమం లో



కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

## మండలంలో 2 పంచాయతీలు 32 వార్డులు ఏకగ్రీవం



మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త

తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మధిర మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మధిర తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మధిర పట్టణ రూరల్ సిఐలు దోమల రమేష్ డి మధు రూరల్ ఎస్సై లక్ష్మీ ్ర భార్గవి లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 27 గ్రామ పంచాయతీలకు గాను సిద్ధినేని గూడెం సైదెల్లిపురం పంచాయతీలు, పలు గ్రామాల్లో మొత్తం 32 వార్డు లు ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులను కేటాయించడం జరిగిందని ఈనెల 9 సాయంత్రం 5 గంటల వరకు ప్రచారానికి అవకాశం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులకు మాత్రమే గ్రామానికి ఒక్కటి చొప్పున వాహనాల ను ప్రచారానికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. వాహనాల అనుమతి కోసం మైక్ పర్మిషన్ల కోసం నిబంధనల మేరకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు తో పాటు ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు డ్రైవర్ లైసెన్స్ తప్పనిసరిగా అనుమతి పత్రానికి జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ప్రచారం చేసుకునేందుకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకు, వాహనం ద్వారా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, దేవాలయాలు చర్చిలు మసీదులు విద్యాసంస్థలు న్యాయస్థానాలు ఆసుపత్రుల పరిసరాల్లో మైక్ ప్రచారాలు చేయరాదని వెల్లడించారు. బెల్ట్ షాపులను నిర్వహించరాదని ముందస్తుగా 32 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. వాట్సప్ ద్వారా కానీ ఇతర సోషల్ మీడియా ద్వారా కానీ, ప్రచారాలలో గాని వ్యక్తిగత దూషణలకు పాల్పడరాదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఎర్రుపాలెం బోనకల్ చింతకాని మండలాల్లో జరుగుతున్న తొలివిడత ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా రాజకీయపక్షాలు అన్ని వర్గాల ప్రజలు పోలీస్ శాఖకు అధికార యంత్రంగానికి సహకరించాలని

## బోనకల్, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం కూటమి మధ్య పోటీ

బోనకల్, ప్రభాతవార్త :

మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్కు సిపిఎం, బిఆర్ఎస్ కూటమికి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. మొత్తం 22 పంచాయతీలు ఉండగా కలకోట గ్రామ పంచాయతీ ఏకగ్రీవమైంది. టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్కుమార్ సతీమణి అనిత కాంగ్రెస్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన పంచాయతీల్లో సి పి ఎం, బిఆర్ఎస్ కూటమి కలిసి పోటీ చేస్తుండగా కాంగ్రెస్ విడిగా పోటీ చేస్తుంది. సిపిఐ రాపల్లి, బ్రాహ్మణపల్లి, ఆళ్లపాడు, చిరునోముల, ముష్టికుంట పంచాయతీల్లో కాంగ్రెస్కు మద్దతునిస్తుండగా మోటమర్రి, గోవిందాపురం (ఎల్) గ్రామాల్లో సిపిఎంకు రాయన్నపేటలో బిఆర్ఎస్కు మద్దతునిస్తున్నది. చిన్నబీరవల్లి గ్రామంలో రెండు కాంగ్రెస్ గ్రూపులతో పాటు సిపిఎం అభ్యర్థి కూడాపోటీ చేస్తున్నారు. ఇక్కడ ప్రధాన పోటీ కాంగ్రెస్ లోని రెండు వర్గాలకు చెందిన సమీప బంధువుల మధ్య పోటీ జరుగుతుంది. రాపల్లిలో కాంగ్రెస్లోని ఒక వర్గానికి బిఆర్ఎస్ మద్దతునిస్తుండగా మరో వర్గానికి సిపిఐ, సిపిఎం, టిడిపి మద్దతునిస్తున్నాయి.

## ఎర్రుపాలెం మండలంలో 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

ఎర్రుపాలెం,డిసెంబర్ 3:

ఎర్రుపాలెం మండలంలో మొదటి విడతలో జరిగ నున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 6 గ్రామపంచాయతీలు ఏకగ్రం అయ్యాయి. జమలాపురం గ్రామపంచాయతీ నుండి ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి తుళ్లూరి నిర్మల కుమారి, గట్ల గౌరవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా బండ్ల ఆత్మప్రసాద్ సతీమణి బండ్ల రాణి, కసవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా షేక్ ఫాతిమాభి,రామన్నపాలెం గ్రామ సర్పంచ్ గా వేమిరెడ్డి పరమేశ్వరి, కండ్రిక గ్రామ సర్పంచ్ గా భుక్యా రాము, చొప్పకట్లపాలెం గ్రామ సర్పంచ్ గా బొగ్గుల శ్రీనివాస్ రెడ్డిలు ఇప్పటివరకు ఏకగ్రీవం అయ్యారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసిన తాసిల్దార్

"ముదిగొండ, ప్రభాతవార్త:

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని సందర్భంగా ముదిగొండ మండలంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గుంజులూరి రాంబాబు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి తాసిల్దార్ సునీత ఎలిజబెత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూమండలంలో దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా నా వంతు సహాయంతో వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు.అనంతరం సునీత ఎలిజబెత్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి వారిని అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్.కే. సైదా పాషా, కట్టకూరి రాంప్రసాద్, గుర్రం రాము, పందుల రాముడు, వెంకయ్య, శ్రీకాంత్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు అదుపులో ధాన్యం లోడు లారీ

మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి ధాన్యంలోడుతో తెలంగాణ పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో బోనస్ తో ధాన్యం విక్రయానికి వస్తున్న లారీని బుధవారం పట్టణ ఎస్సై కిషోర్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. సరిహద్దు వ్యవసాయ చెక్పోస్టు వద్ద తనిఖీల్లో భాగంగా ఈ లారీని గుర్తించినట్లు దోమల రమేష్ తెలిపారు. లారీ డ్రైవర్ తో పాటు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి బీసీ నాయకులకు ఘనంగా సన్మానం

తిరుమలగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు ఆధ్వర్యంలోతిరుమలగిరి పట్టణం నుండి నూతనంగా సూర్యాపేట జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా ఎన్నికైన యేల్సోజు దీనదయాల్ మరియు సూర్యపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మేడబోయిన యాదగిరి లకు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ పార్టీ మీ మీద నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు నిబద్ధత,అంకితభావంతో పనిచేసి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, బీసీలు ఏ రాజకీయ పార్టీలో ఉన్న బీసీల హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం, రాజకీయ అధికారం కోసం పనిచేయాలని కోరారు.

# భవిత కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగ దినోత్సవం

### దివ్యాంగుల పరిజ్ఞానంలో అద్భుత ప్రతిభ ప్రియాం అభ్యసన కిట్లను అందజేసిన ఎంఈఓ ఆనంద్ కుమార్



**అన్నపరెడ్డిపల్లి,డిసెంబర్ 03,ప్రభాతవార్త:**

అన్నపురెడ్డిపల్లి మండలం, ఎర్రగుంట(పెద్దిరెడ్డిగూడెం) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా బుధవారం నిర్వహించారు. విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్నపురెడ్డిపల్లి వైద్యాధికారిణి ప్రియాంక పాల్గొన్నారు. వైద్యురాలు మాట్లాడుతూ మేనరికం పెళ్లిళ్ల చేసుకోవడం వల్ల దంపతులకు జన్మించిన శిశువులకు అవయవ లోపాలు కలుగుతాయని తెలియజేశారు. దివ్యాంగులు పరిజ్ఞానంలో అద్భుత ప్రతిభను కలిగి ఉంటారని పేర్కొన్నారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ దివ్యాంగులైన స్టీఫెన్ హాకింగ్స్, నికి విచుస్కి, సీతా రామచంద్రన్ లాంటి వారు ఆయా రంగాలలో రాణించారని గుర్తు చేశారు. మంగళవారం, బుధవారం నిర్వహించిన దివ్యంగా క్రీడల్లో పాల్గొన్న విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు విద్యాశాఖ అందించిన ప్రత్యేక అభ్యసన కిట్లను ఎంఈఓ, వైద్యురాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ కే కుమారి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం వసుంధర, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లకావత్ జయరాం, ప్రత్యేక పిల్లల ప్రత్యేక రిసోర్స్ పర్సన్ శ్రావణ్, సిఆర్పి కె శిరీష, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భవిత ప్రత్యేక అవసరాల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు

**భద్రాచలం (టౌన్), ప్రభాతవార్త :**



వరల్డ్ డిజేబుల్ డే పురస్కరించుకొని భవిత ప్రత్యేక అవసరాల పాఠశాల వారి ఆహ్వానం మేరకు జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ భద్రాచలం వి. శివనాయక్ చీఫ్ గెస్ట్ గా పాల్గొని న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజేబుల్ డే ను స్పెషల్ ఏబుల్ డే గా భావించడం సమాజంలో ఉన్న సానుకూల దృక్పథాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల తల్లిదండ్రులకు వారికి ఉన్న చట్టపరమైన హక్కులు, అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై వివరించి అవగాహన కల్పించారు. సాధారణ పిల్లలతో పోల్చితే స్పెషల్ ఏబుల్ పిల్లల అవసరాలు, బాధలు భిన్నంగా ఉంటాయని, తల్లిదండ్రులు వాటిని ధైర్యంగా ఎదుర్కొంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే డిజేబుల్ స్కూల్ టీచర్లు పిల్లలను ప్రేమగా, ఆప్యాయంగా చూసుకుంటూ మంచి వాతావరణాన్ని కల్పించడం ప్రశంసనీయమని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం కొన్ని అవసరాలు తమ దృష్టికి వచ్చినట్లు, వాటిని నెరవేర్చేందుకు తాను ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రతి ప్రత్యేక పిల్లవాడిలో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, అందువల్ల తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ తీసుకొని ఇలాంటి మంచి వాతావరణం ఉన్న పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు. తదుపరి భద్రాచలం అడ్వకేట్ బార్ అసోసియేషన్ సభ్యులు కూడా తల్లిదండ్రులకు, టీచర్లకు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొన్న వారికి శివనాయక్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. సీనియర్ అడ్వకేట్లు అవులూరి సత్యనారాయణ, అంబేద్కర్, టి లలిత, సాధన పల్లి సతీష్, బందారు రమేష్, చల్లా శివకృష్ణ, మానస, పరిటాల సంతోష్ పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరగాలంటే పీవో,ఓపీవో పాత్ర కీలకం

### -జిల్లా ఎన్నికల అబ్జర్వర్ వీ.సర్వేశ్వర్‌రెడ్డి

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**

ఎన్నికలు సజావుగా జరగాలంటే పీవో, ఓపీవోల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అబ్జర్వర్ వీ.సర్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని మార్కెట్ యార్డు నందు గల రైతు వేదికలో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు సర్పంచ్/ వార్డు మెంబర్ల శిక్షణ తరగతులు జరిగాయి. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన సర్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ .. అధికారులు ఎవరూ కూడా ఎన్నికల నిర్వహణలో అశ్రద్ధ వహించకుండా సజావుగా జరిగేటట్లు కృషి చేయాలని తెలియజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీ.నారాయణ, ట్రైనర్స్ శ్రీనివాస్, వంశీ, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

### 8 సర్పంచులకు 21వార్డులకు నామినేషన్లు దాఖలు

**కారేపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త**



మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సింగరేణి మండలం లో బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్ల మొదటి రోజు 8 సర్పంచ్ పదవులకు 21 వార్డులకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు అందజేశారు. మండలంలో 41 గ్రామపంచాయతీలకు సంబంధించి 11 కేంద్రాల ద్వారా ఆయా పంచాయతీల పరిధిలోని 41 సర్పంచులు356 వార్డు మెంబర్లకు సంబంధించి అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఏదైనా సమాచారం కావాలంటే తెలియని విషయాలు ఏమైనా ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా సంబంధిత పంచాయతీ కార్యదర్శుల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏర్పాటు చేశారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసీపీ బి. శ్రీనివాసులు

**కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల పరిధిలోని సమస్యా త్మక గ్రామాలైన పండితాపురం,బర్లగూ డెం,గోవింద్రాల లో పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా కారేపల్లి సర్కిల్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి బి. శ్రీనివాసులు బుధవారం పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు రాజకీయ పక్షాలు,బరిలో నిలిచిన అభ్యర్థులు,ప్రజలు సహకరించాలని కోరారు.పోలీసు నిబంధనలకు అను గుణంగా ప్రతి నడుచుకోవాలని కోరా రు.శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని ఈ సందర్భంగా ఏసిపి హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సిఐ ఎన్.సాగర్,కామేపల్లి ఎస్ఐ పి.శ్రీకాంత్ పాల్గొన్నారు.



## టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దివ్యాంగ దినోత్సవం

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీపీఎస్ వ్యవస్థాపకులు సతీష్ గుండపనేని మాట్లాడుతూ... దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కోరుతూ, దివ్యాంగ మహిళ అంధుల క్రికెట్ టీం విజయం సాధించినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రవీణ్ కుమార్ ,జగ్గుదాస్ రాము, కరుణాకర్, కళాబాబు రెడ్డి, చాంద్ పాషా, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన

### పాల్గొన్న సైబర్ క్రైమ్ డిఎస్పి అశోక్

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**




కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి బి అశోక్ ముఖ్యఅతిథిగా రామవరం లోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఆన్లైన్ కంప్లైంట్ చేయాలని, నేరం జరిగిన వెంటనే ఒక గంటలోపు 1930 కి కాల్ చేస్తే బాధితుల డబ్బులు పోకుండా హోల్డ్ చేసి వారికి వెంటనే న్యాయం జరుగుతుందని, ఆ గోల్డెన్ అవర్ గురించి డిఎస్పి అశోక్ తెలియజేశారు. సోషల్ మీడియాలో ఫోటోలు అప్లోడ్ చేయడం గాని అనుమానితుల లింకులు ఓపెన్ చేయడం గాని తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం గాని, చేయకూడదని అలా చేసిన సైబర్ నేరస్తులు మనకు తెలియకుండానే మన యొక్క వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి డార్క్ వెబ్ నందు అమ్ముకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జితేందర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొణిజర్ల మండలంలో.. సర్పంచ్ బరిలో 73 మంది అభ్యర్థులు

**కొణిజర్ల డిసెంబర్ 03 ప్రభాత వార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్లో భాగంగా మొదటి దశ ఎన్నికల ప్రక్రియలో కొణిజర్ల మండలంలో 27 గ్రామ పంచాయతీల్లో పలువురు అభ్యర్థులు సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసేందుకు నామినేషన్ పత్రాలు సమర్పించివిషయం తెలిసిందే. కాగా వాటి పరిశీలన అనంతరం తిరస్కరణ పోను మొత్తం 159 మంది సర్పంచ్ అభ్యర్థులకు బుధవారం నాడు మండల పరిధిలో ఆయా నామినేషన్ క్లస్టర్ల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. అనంతరం మిగిలిన 73 మంది సర్పంచ్ బరిలో ఉండగా వారికి ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగింది. వార్డు స్థానాలకు ఉపసంహరణలు మినహా మొత్తం 524మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని స్థానిక ఎంపీడీఓ జి వర్ష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు స్థానిక సంస్థల ఎన్నికలను ఆయా గ్రామాల ప్రజలు అందరూ ఎటువంటి రాగ ద్వేషాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు.




## ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 3(ప్రభాత వార్త )



ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ కొత్త పాలకవర్గ సభ్యులను యూనియన్ సలహాదారులు నరేంద్ర వెంపటి,వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేంద్ర కొత్త పాలకవర్గాలను సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేపించారు.బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు గౌరవ ప్రెసిడెంట్ కిషన్, ఉపాధ్యక్షులు పాషా, ట్రెజరర్ గా సైదులు, సెక్రటరీగా షేక్ జానీ, ఉపాధ్యక్షులు 1 గిరి, ఉపాధ్యక్షులు టు భద్రం, ట్రెజరర్ 2 రామ్మూర్తి, జాయింట్ సెక్రెటరీ నామాల నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ 2 హనుమంతు, ఈసీ మెంబర్స్. వడ్లకొండ శీను, శ్రీకాంత్,వెంకటేష్,అంజి,ఫయాజ్, దిలీప్,హాలీం,ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన ప్రెసిడెంట్ కిషన్ మాట్లాడుతూ.. గ్రూప్ అభివృద్ధి కోసం గ్రూపులో ఉన్న సభ్యులకి ఏ సమస్య వచ్చినా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

## కేదాసు అంజమ్మ గారికి నివాళులు: శెట్ల

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 3(ప్రభాత వార్త)



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాష్ట్ర మున్నూరు కాపు నాయకులు శెట్టి రంగారావు కేదాసు అంజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బుధవారం రిటైర్ డి ఎస్ పి కేదాసు నర్సయ్య సతీమణి అంజమ్మ దశదిన కర్మ హరిత గార్డెన్ నిర్వహించారు..ఈ కార్యక్రమంకు హాజరయ్యి అంజమ్మ చిత్రపటానికి పూలు జల్లి నివాళులు అర్పించారు వీరితోపాటు కనిశెట్టి నర్సయ్య, మదూరి పూర్ణ చందర్ రావు,సి హెచ్ విప్లవ్ కుమార్,తిరుమలశెట్టి జయప్రకాశ్,జి శ్రీదేవి,సీనియర్ సిటిజన్స్ ఎన్ విష్ణుమూర్తి ,కె గోపిరెడ్డి ,కె సుదర్శన రెడ్డి,ఆర్ రవీందర్ రావు, బి నాగేశ్వరరావు,యాసా వెంకటేశ్వరఎంప్లాయస్ యూనియన్ నా నాగరాజు,దేవిశెట్టి వెంకటేశ్వర్లు మరియు దేవిశెట్టి రంగారావుతదితరులు.. అనంతరం డి ఎస్ పి కేదాసు నర్సయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## 8l లక్షల కు ఐపీ దాఖలు

ఖమ్మం లీగల్,ప్రభాతవార్త

ఖమ్మనం జిల్లా , రాంక్య తండా కు చెందిన గుగులోత్ చంటి రూ. 81,36 లక్షల కు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. పిర్యాది దారుడు పురుగు మందుల వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తుల నుండి అధిక మొత్తంలో అప్పులు చేసినాడు. ఈ వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో, రుణదాతల నుంచి ఒత్తిడి తీవ్రం కావడంతో 19 మందిని ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది అయిన పొట్లపల్లి విప్లవ్ కుమార్ ద్వారా బుధవారం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళా దారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బిజెపి ఆందోళణ

**కార్యకర్తలు అరెస్టు, పోలీస్ స్టేషన్ తరలింపు**

ఖమ్మం డిసెంబర్ 3, ప్రభాత వార్త:




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవీ దేవతలపై, యావత్ హిందూ సమాజ మనోభావాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా నేతలు బుధవారం వీధుల్లోకి వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జడ్పీ సెంటర్ లో బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు. బిజెపి నేతలు ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు పెద్ద ఎత్తున అక్కడ చేరుకొని ఆందోళన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, బిజెపి నేతలకు, కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నిరసన ఆందోళన కార్యక్రమం తీవ్రం కావడంతో పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పార్టీని ఖిముస్లిం పార్టీఖిగా భావిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని ముస్లిం దేశంగా మార్చాలనే దృఢ సంకల్పంతో ఉన్నట్లు కనిపిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, హిందూ దేవీ దేవతలపై పదే పదే అనుచిత వ్యాఖ్యలు చేయడం రేవంత్ రెడ్డికి పరిపాటి అయిందని ధ్వజమెత్తారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మీడియా ఇన్చార్జి డా.. నెల్లూరి బెనర్జీ, మందడపు సుబ్బారావు , వీరెల్లి రాజేషు, రవి రాథోడ్ ,ఆర్ వి ఎస్ యాదవ్, దొడ్డ అరుణ ,రజనీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆరోగ్యంకై నిబద్ధతతో కూడిన సేవలు

**దివ్యాంగుల ఎదుగుదలకు తోడుగా ఉందాం**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామరావు**

**అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్బంగా ప్రత్యేక క్యాంపులు**

ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 3(ప్రభాత వార్త)



శారీరక వైకల్యత వల్ల దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడుతారని, వారి మానసిక,శారీరక ఆరోగ్యం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిరంతరం నిబద్ధతో సేవలు అందిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామరావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేషన్ కార్యక్రమంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. రామారావు పాల్గొని మాట్లాడుతూ..డిసెంబరు 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, దివ్యాంగుల రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా ఎదుగుదలను ప్రోత్సహించేలా మనమందరం వారికి తోడుగా, అండగా వుండామని అన్నారు. వారి హక్కులు పూర్తిగా అందేలా అధికారులు సహాయం చేయాలనీ, వారి సమస్యలు,ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.శారీరక వైకల్యత వల్ల దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడుతారని, వారి మానసిక, శారీరక ఆరోగ్యం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిరంతరం అవసరమైన సేవలు అందిస్తామని, క్యాన్సర్, హైపర్ టెన్షన్, మధుమేహం మొదలైన అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాలు ఏర్పాటుచేసి దివ్యాంగుల ఆరోగ్యం పట్ల మంచి నిబద్ధతతో కూడిన సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు.అందుకే ఖమ్మం నగర పాలక సంస్థ లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు.వైద్య శిబిరంలో డాక్టర్లు కృష్ణ చైతన్య, సాయి కుమార్, ఏ.ఎన్.ఎం. దయమణి, డి.ఈ.ఓ. నాగలక్ష్మి ,, ఆశ కార్యకర్తలు అరుణ, వరలక్ష్మి ,, పద్మ, ఝాన్సీ, రఫియా వైద్య సేవలు అందించారు. బాలసదనం ను సందర్శణ బాలసదన్ లో పిల్లల దత్తత కోసం అప్లికేషన్లు పెట్టుకున్నవారి అప్లికేషన్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఆర్.బి.ఎస్.కే. టీం ను పంపించి డాక్టర్, సిబ్బందితో ప్రతినెల బాలసదన్ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయిస్తానని అన్నారు. పిల్లలకోసం కావలసిన మందులను ప్రభుత్వ జనరల్ హాస్పటల్ నుండి ఏర్పాటు చేయిస్తానని,రొటీన్ చెకప్ లలో భాగంగా సమీప పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్, సిబ్బందితో వైద్యపరీక్షలు నిర్వహిస్తామని, బాలసదన్ పరిసరాలు పరిశుభ్రంగా వుండాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలకు అందిస్తున్న భోజనం, మంచినీరు ఏర్పాట్లు సుచి, శుభ్రతతో పాటించాలని, కేర్ టెకర్స్ ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రాక్టీస్ లో పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. రామరావు తెలిపారు. బాలసదన్ నిర్వాహకులు డి.సి.పి.వో టి. విష్ణు వందన, ఇంచార్జ్ మేనేజర్ కే. యశోద, చైల్డ్ హోమ్ మరియు శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగవైకల్యం అడ్డు కాదు సంకల్పమే ముఖ్యం

**మణుగూరు ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్**

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 3:



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో బుధవారం పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ అంగవైకల్యం అనేది అడ్డంకి కాదు, సంకల్పం ఉన్న చోట అవకాశాలు అంతులేవు అని దివ్యాంగులు ధైర్యం, పట్టుదలతో ప్రతి రంగంలో ఉజ్జ్వల విజయాలు సాధిస్తున్నారని, వారిని ప్రోత్సహించడం మన అందరి బాధ్యతఖి అని అన్నారు. దివ్యాంగ పిల్లలు ఉద్యోగం, విద్య, క్రీడలలో సమాన గౌరవం పొందాలంటే కుటుంబాలు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేయాలన్నారు. సింగరేణి సంస్థ ప్రతి ఏడాది దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అర్థవంతంగా జరుపుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంతోష్ నగర్ శ్రీ సత్య సాయి దివ్యాంగుల పాఠశాల, సింగరేణి పాఠశాల, బాంబే కాలనీ ఎక్సలెంట్ స్కూల్ తదితర పాఠశాలల విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం అధికారులు దివ్యాంగ పిల్లలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి.మధన్ నాయక్, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, శ్రీ సత్యా సాయి దివ్యాంగుల పాఠశాల నిర్వాహకులు, సేవ సెక్రటరీ షాకీర బేగం, సేవ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న యూటీఎఫ్ జిల్లా స్థాయి సమావేశం

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 03:**

మణుగూరులో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీ.ఎస్ .యు.టి.ఎఫ్.) మణుగూరు మండల సన్నాక సమావేశం నిర్వహించారు. మణుగూరు మండల నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుతం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాల కోసం తీర్మానాలు చేయనున్నారని తెలిపారు. ఈ నెల 7న అశ్వరావుపేటలో అమరజీవి కామ్రేడ్ జీ యావుద్దీన్ ప్రాంగణంలో జిల్లా విస్తృత కమిటీ సమావేశాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం



తీర్మానాలు చేయనున్నారు. కావున మండలంలోని యుటిఎఫ్ కార్యకర్తలందరూ అశ్వారావుపేట జరిగే జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మణుగూరు మండల విద్యాశాఖ అధికారి జి స్వర్ణ జ్యోతి చేతుల మీదుగా జిల్లా విస్తృత స్థాయి సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. చేయనున్నారని తెలిపారు. అమరజీవి కామ్రేడ్ జియావుద్దీఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి త్రినాథ్, ఉపాధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్, తోట విజయలక్ష్మి, సీనియర్ నాయకులు గోరంట్ల సురేష్ ఎస్ కే హసన్, పూణ్యం నాగేశ్వరరావు నర్సింగారావు, పి సరూప రాణి ,సునీత, లక్ష్మీకాంతం, సరస్వతి, టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు




## ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నిక

**అశ్వాపురం,ప్రభాత వార్త**



అశ్వాపురం మండలంలోనిసంద్రలబోడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తెల్లం నాగమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పంచాయితీ లో ఎనిమిది వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన నలుగురు అభ్యర్థులు, బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన నలుగురు అభ్యర్థులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామ పంచాయతీ లో సుమారు 400 మంది ఓటర్లు ఉండగా గ్రామ పంచాయతీ లోని పెద్దలు రాజకీయ పార్టీలు ఒక అవగాహనకు వచ్చి ఏకగ్రీవం గా ఎన్నుకోవటం పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు

## ఈ నెల 4న ఎన్నికల ఖర్చుల వ్యయం పై అవగాహన సదస్సు

### మణుగూరు ఎంపీడీవో టీ. శ్రీనివాసరావు

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 3:**



గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు – 2025 నేపథ్యంలో ఈ నెల 4న మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్య అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మణుగూరు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఎంపీడీఓ)సహాయ జిల్లా ఎన్నికల అధికారి (ఏ డీ ఈ ఏ) తేళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఎంపీడీ వో కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడారు తెలిపారు. ఈ నెల 04 ఉదయం 11:00 గంటలకు మణుగూరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చులను నిర్ణీత విధానాలు, పరిమితులు, పత్రాల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంపై పూర్తి అవగాహన కల్పించడానికి జిల్లా, మండల స్థాయిలో నియమించబడిన ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పీ.లావణ్య, జిల్లా ఆడిట్, జిల్లా ఎన్నికల ఖర్చు అధికారి, కె. ఆదినారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ఎన్నికల ఖర్చు అధికారి తో పాటుమణుగూరు మండలంలో సర్పంచ్ వార్డు సభ్య స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా వారు నియమించిన ఎన్నికల ప్రతినిధి (ఎలక్షన్ ఏజెంట్) ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావలసినదిగా, ఎన్నికల ఖర్చుల పత్రాల సక్రమ నిర్వహణకు సంబంధించి ఈ సమావేశం అత్యంత ముఖ్యమైనదని, అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎన్నికల ఖర్చుల నిర్వహణపై స్పష్టమైన అవగాహన పొందాలని కోరారు.

## ఎన్నికల నిర్వహణ పై ప్రెసిడింగ్ ఆఫీసర్స్‌కు శిక్షణ

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 03:**

మణుగూరు మండలంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు – 2025 నిర్వహణలో భాగంగా బుధవారం మణుగూరు మండల పరిధిలో నియమించబడిన ప్రెసిడింగ్ ఆఫీసర్స్ (పీవో ) లకు శిక్షణ కార్యక్రమం మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించారు.మణుగూరు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఎంపీడీఓ),సహాయ జిల్లా ఎన్నికల అధికారి (ఏ డి ఈ ఏ) టీ.శ్రీనివాస రావు ఎన్నికల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత, సజావైన వ్యవస్థను నిర్ధారించడానికి ఈ శిక్షణ అత్యంత కీలకమైందని, మణుగూరు మండలంలోని ఎన్నికల కోసం నియమించబడిన ప్రతి ప్రెసిడింగ్ ఆఫీసర్ ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వర్ణ జ్యోతి, ఎం పీ వో పి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో సర్పంచ్ లకు 42 మంది, వార్డుల అభ్యర్థులుగా 348మంది పోటీ

### మండలంలో 132 వార్డుల్లో 9 ఏకగ్రీవం

**మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 3.**



మణుగూరు మండలంలో సర్పంచ్ ఎన్నికలలో భాగంగా అభ్యర్థుల ఉపసంహరణ గడువు ప్రక్రియ బుధవారం ముగిసింది. మండలంలో మొత్తం 14గ్రామ పంచాయతీలకు గాను 132 వార్డులు ఉండగా 9 వార్డులు మాత్రమే ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మణుగూరు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 14 సర్పంచ్ స్థానాలకు 42 మంది, 123వార్డు మెంబర్ల స్థానాలకు 348 మంది అభ్యర్థుల పోటీలో ఉన్నట్లు 9 వార్డు లు ఏకగ్రీవం అయ్యాయని మణుగూరు ఎంపీడీవో టీ. శ్రీనివాస రావు తెలిపారు. మండలంలోని బుగ్గ 2, దమ్మక్కపేటలో3, గుట్టమల్లారం3, ఇప్పల సింగారం2, కట్టు మల్లారం2, కూనవరం3, లంక మల్లారం3, ముత్యాలమ్మ నగర్2, పగిడేరు4, రామానుజవరం3, సమితి సింగారం 5, సాంబాయిగూడెం3, తిర్లాపురం4, తోగ్గూడెం3చొప్పున 42మంది సర్పంచ్ ల స్థానాలకు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మండలంలోని బుగ్గ 11, దమ్మక్కపేటలో24 గుట్టమల్లారం17, ఇప్పల సింగారం16, కట్టు మల్లారం16, కూనవరం41, లంక మల్లారం17, ముత్యాలమ్మ నగర్ 27, పగిడేరు20, రామానుజవరం38, సమితి సింగారం48 సాంబాయిగూడెం25 తిర్లాపురం30, తోగ్గూడెం18చొప్పున 348 మంది వార్డు సభ్యుల స్థానాలకు పోటీ లో ఉన్నట్లు ఆయన తెలిపారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద ఉపసంహరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పి వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సిఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఇద్దరు ఎస్ఐలు సిబ్బందితో కలిసి విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు పలు అంశాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు.ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోవద్దని, డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులు కూర్చోరాదని అన్నారు. ఆటోను కండిషన్‌లో ఉంచుకునేలా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే వారిని ఫస్ట్ ఎయిడ్ నిమిత్తం ఆసుపత్రులకు తరలించి మానవత్వం చూపించాలన్నారు. ఆటోలకు హైఓల్టేజీ బల్బులు అమర్చి ఎదురుగా వచ్చే వారికి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ప్రయాణికులు ఇబ్బందులకు గురైతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముగిసిన అభ్యర్థుల ఉపసంహరణ గడువు

### 23 పంచాయతీలలో మూడు పంచాయతీల సర్పంచ్ లు ఏకగ్రీవం

**పినపాక,ప్రభాకర్ వార్త,డిసెంబర్ 3.**



స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మొదటి విడతకు సంబందించిన అభ్యర్థుల ఉపసంహరణ గడువు బుధవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. మండల పరిధిలోని మొత్తం 23 గ్రామ పంచాయతీలకు గాను 3 పంచాయతీల సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి.పాతరెడ్డి పాలెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాగబోయిన నాగకుమారి పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,జగ్గారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొగ్గల సుహాసిని ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది.మరో పంచాయతీకిష్టాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కారం పాపారావు సైతం ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారు.పై మూడు పంచాయతీలకు సంబంధించి ఏకగ్రీవంలో ఉప సర్పంచ్ లుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులకు అవకాశం కల్పించారు.మొత్తం మీద స్థానిక ఎన్నిక బరిలో కాంగ్రెస్ పార్టీ మూడు పంచాయతీలను ఏకగ్రీవంగా గెలిపించుకొని బోనీ కొట్టింది.ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నిక కాబడిన 3 పంచాయతీలలో రెండు పంచాయతీలు మహిళలకు స్థానిక ప్రజలు పట్టం కట్టారు.

## శ్రీధర్మశాస్త్ర అభిషేక పూజలు

### మణుగూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయంలో

### అష్టాదశ ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమం

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 03:**

శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం నందు బుధవారం మహాశివుని సన్నిధిలో శ్రీధర్మశాస్త్ర అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామచంద్రమూర్తి, పురోహితులు అద్వైత్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అష్టాదశ (18) ద్రవ్యాలతో అయ్యప్ప స్వామికి తోటి అయ్యప్ప స్వాములచే అభిషేకం నిర్వహించారు. అయ్యప్పలు, భక్తుల నడుమ స్వామి వారి అభిషేకం విశేషంగా జరగా, ముఖ్యం గా కార్తీక మాసం నుండి ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు, ఈ యొక్క విశేషమైన అభిషేకంలో పాల్గొనడం తమకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని, తమ చేతితో స్వయంగా అయ్యప్పకు అభిషేకం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నే మధు స్వామి, కామాద్రి ప్రశాంత్ స్వామి, గ్రామప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు చెప్పాలి

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త** : ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టియుసిఐ(అనుబంధం) ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో బుధవారం సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ గారికి వినతి పత్రం అందజేసిన షేక్ యాకుబ్ పాషలి, రాష్ట్ర అధ్యక్షులు, రాజశేఖర్ జిల్లా నాయకులు, అనంతరం కమిషనర్ కి వివరిస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ప్రతినెల వేతనాలలో కట్ చేసిన సీఎం పిఎఫ్ పైసలు కార్మికుల ఎకౌంటులో 2023 తర్వాత, జమా కావడం లేదన్నారు. వెంటనే ఎవరి జీవతంలో కట్ చేశారో ఆకట్ చేసిన పైసలు కార్మికుల అకౌంట్లో జమ చేయాలని, కోరారు.దీనికి స్పందించిన కమిషనర్ కార్మికుల యొక్క లెక్కలు ఇల్లందు సింగరేణి



అధికారులు పంప లేదన్నారు. పంపించిన వెంటనే యొక్క అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. సీఎం పిఎఫ్ ఆఫీసులో పెండింగ్ లేవని వారు తెలియజేశారు. సింగరేణి అధికారులు ఇప్పటికైనా కార్మికుల పైసలు లెక్కలు వెంటనే సీఎం పిఎఫ్ ఆఫీసుకు పంపే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు

## ఎన్నికల విధుల నుండి మినహాయించాలి

**ఇల్లందు అర్బన్,డిసెంబర్ 3, ప్రభాత వార్త:** గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నుంచి దివ్యాంగులకు,ఆరు నెలల లోపు రిటైర్మెంట్ ఉన్న వారికి,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి,గర్భిణీ స్త్రీలకు,పాలిచ్చే తల్లులకు, వృద్ధులైన ఉపాధ్యాయులకు ఎన్నికల వేయకుండా మినహాయింపు ఇవ్వాలని ఎన్నికల అధికారిని కోరుతూ బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు.వీరికి ఇప్పటికే ఎన్నికల విధులకు హాజరు కావాలని సూచించారని,.వీరిని ఎన్నికల విధుల నుండి మినహాయించాలని టిపిటిఎఫ్ ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఇల్లందుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గతంలో జరిగిన ట్రైనింగ్ నందు వీరికి ఎన్నికల విధులనుండి మినహాయింపు ఇవ్వాలని వినతి



పత్రం ఇచ్చినప్పటికీ తిరిగి మరలా వారికి ఎన్నికల విధులు కేటాయించడం జరిగిందని,అట్టి వారిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల విధులు నుండి మినాయింపు ఇవ్వాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు భాగ్యారావు,మండలాధ్యక్షుడు భూక్య వెంకట్రాం ,ప్రధాన కార్యదర్శి , సర్వేశ్వరరావు ఎన్నికల అధికారులను కోరారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** సింగరేణి అధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంఅంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భముగా ఇల్లందు ఏరియా బ్లాక్ డైమండ్ స్టేడియం లో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య పాల్గొని క్రీడలను ప్రారంభించినారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడం కోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై,1998 నుండి ప్రతి సంవత్సరం వికలాంగులకు సంబంధించిన ఒక అంశంతో అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన నిర్వహించబడుతుంది. దివ్యాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తూ ప్రోత్సాహాన్ని



అందించాలని అలాగే అవయవాలు లేక పోయిన ఆలోచనలో ఎవరికి తీసిపోమని నిరూపించారు ఈ సంవత్సరం ఖిఅంగవైకల్యాన్ని అధిగమించి అందరితో సాగిపోఖీ అనే నినాదంతో సాగిపోవలని అన్నారు. సింగరేణి కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దివ్యాంగులకు పోటీలను నిర్వహించి వారిలో మానశిక ధైర్యాన్ని కలుగచేస్తున్నదని అన్నారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించినారు .ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారాం, సింగరేణి పాఠశాల హెచ్.యం. బి.శ్రీనివాస్, యస్.పి.ఆర్.డి. ప్రెసిడెంట్ టి.ప్రవీణ్ కుమార్, సెక్రెటరి సి.హెచ్. రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక ఎన్నికల్లో టిడిపి పోటీ

**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నా స్థానిక సంస్థ ఎన్నికల్లో టీడీపీ పోటీలో ఉంటుంది ఇల్లందు మండలంలో విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుంది అని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తెలిపారు. 20సంవత్సరాలనుండి తెలుగుదేశం పార్టీ లో పని చేస్తున్న విద్యార్థి సంఘ నేత చాందావత్ రమేష్ బాబు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు అని, రమేష్ బాబు గత స్థానిక సంస్థ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై పోటీ చేశాడు అని తెలిపారు, విద్యావంతుడు, స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ,విజయలక్ష్మి నగర్ ప్రజలకు అవసరాలు తీరుస్తూ, ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నాడు అని, ఓసీ నివాసితులకు ఆర్ అండ్ ప్యాకేజీ ప్రకటించాలని అదేవిధంగా స్థానికంగా ఉంటున్న ప్రజలకు వారి ఇళ్లకు స్థలాలను ప్రభుత్వం రెవెన్యూ వారికి అప్పగించి ద్వారా ప్రజలకు పట్టాలు అందించాలని ఓసి ఉద్యమం లో కీలకంగా వ్యవహరించిన రమేష్ బాబు మా అభ్యర్థిగా ప్రకటించి రామన్న ఎన్నికల్లో విజయలక్ష్మి నగర్ ప్రజల ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా చాందావత్ రమేష్ బాబు గెలుస్తాడని ఆశా భవాని ముద్రగడ వంశీ వంశీ తెలియజేశారు అలాగే విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీలలో వార్డులో కూడా పోటీ చేస్తున్నాం అని, బాలాజీ నగర్ గ్రామ పంచాయితీ లో కూడా వార్డులలో పోటీ చేస్తున్నాం అని వారు తెలిపారు.

## దివ్యాంగులను చులకన చేసి చూడకూడదు

**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** సమాజంలో దివ్యాంగులను చిన్న చూపు చూడకూడదని వారికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇల్లందు కోర్టులో ఇల్లందు మండలం న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ చదువు , ఉద్యోగాల భర్తీ, పనిచేసే విషయంలో దివ్యాంగులకు సమాన హక్కులు ఉంటాయని అన్నారు, దివ్యాంగులకు ఉద్యోగ నోటిఫికేషన్లో కోట ఉంటుందని, సొంత తెలివితేటలతో ఏదైనా వ్యాపారాన్ని ప్రారంభించినట్లయితే తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని తెలిపారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సేతు యాప్ అనే ప్రత్యేక యాప్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా చదువుకున్న దివ్యాంగులు వారి సర్టిఫికెట్లు అప్లోడ్ చేసుకొని ఉద్యోగ నోటిఫికేషన్లు కోసం సులభంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు, ఈ యాప్ గురించి అవగాహన లేని దివ్యాంగులు దగ్గర్లో ఉన్న మీసేవ కేంద్రాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకునే వెసులు బాటు ఉంటుందని అన్నారు. అనంతరం జడ్జి చేతుల మీదుగా ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులను శాలువాతో సత్కరించి, వారికి పండ్లు ఫలాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలంలో మందకొడిగా నామినేషన్ల పర్వం

**నమోదుఇల్లందు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల మూడో విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఇల్లందు మండలంలో బుధవారం ధీమా గానే ప్రారంభమైంది. మొత్తం 29 గ్రామ పంచాయతీల పరిధిలో మొదటి రోజున సర్పంచ్, వార్డు మెంబర్ స్థాయిలకు తక్కువగానే నామినేషన్లు దాఖలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.సర్పంచ్, వార్డు మెంబర్ నామినేషన్ల సంఖ్య తగ్గుముఖంమొత్తం 29 సర్పంచ్ స్థానాలకు గాను తొలి రోజు కేవలం 9 నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి. అలాగే, మొత్తం 274 వార్డు సభ్యుల స్థానాలకు గాను కేవలం 13 నామినేషన్లు మాత్రమే నమోదయ్యాయి.మండలంలోనిధనియాలపాడు ఇందిరానగర్,మామిడిగూడెం, పోచారం తండా, రొంపేడు పంచాయతీలలో ఒక్కో నామినేషన్ చొప్పున వచ్చాయి. కొమరారం పంచాయతీలో మాత్రం ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు.రాజకీయాల్లో సర్దుబాట్ల ప్రయత్నాలు వేగంశుక్రవారంతో నామినేషన్ల గడువు ముగియనుండటంతో, రాజకీయ పార్టీలలో అంతర్గత సర్దుబాట్లు, పొత్తుల చర్చలు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం నాటికి భారీగా నామినేషన్లు పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య హోరాహోరిఈసారి పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య నెలకొననున్నట్లు తెలుస్తోంది. కొన్ని పంచాయతీలలో పొత్తుల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పలు పార్టీలకు చెందిన నేతలు స్వతంత్రంగానే బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు.మొదటి రోజున చురుకుదనం తక్కువగా కనిపించినా, గడువుకు దగ్గరపడుతున్న కొద్దీ నామినేషన్ల సంఖ్య ఊపందుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## సెగ్మెంట్లో ఎన్నికల ..పంచాయి

### తీపాత కొత్త కలయికలతో సామాజికంగా గ్రూపులు

**మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త** తొలి విడత ఎన్నికల నిర్వహించేనున్న మధిర నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో 106 గ్రామ పంచాయతీలకు గాను 11 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మధిర మండలంలో 27 పంచాయతీలకు గాను సైదల్లిపురం సిద్దినేనిగూడెం పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. బోనకల్ మండలంలో 22 పంచాయితీలకు గాను కలకోట పంచాయతీ, చింతకాని మండలంలో 26 పంచాయతీలకు గాను రేపల్లెవాడ రాఘవపురం జీపీలు, ఎర్రుపాలెం మండలంలో గోసవీడు, చొప్పకట్లపాలెం, జమలాపురం, కండ్రిక ,గట్ల గౌరారం , కాచవరం గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. వీటిలో రాఘవపురం పంచాయతీ సిపిఐ పక్షాన నిలువగా మిగిలిన పంచాయతీలన్నీ కాంగ్రెస్ ఖాతా లో ఏకగ్రీవమయ్యాయి. బోనకల్ చింతకాని మండలాల్లో సిపిఎం టిఆర్ఎస్ పార్టీల మధ్య కుదిరిన అంగీకార ఒప్పందాల మేరకు గ్రామాల్లో అభ్యర్థులను పోటీకి నిలపగా, మధిర ఎరుపాలెం మండలాలతోపాటు చింతకాని బోనకల్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన అభ్యర్థులు బరిలో నిలిచారు. మధిర చింతకాని మండలంలో సిపిఐ పార్టీ పక్షాన పోటీలో ఉన్న అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది.

కాంగ్రెస్కు తప్పని రెబల్స్ బెడపార్టీ గుర్తులతో ప్రమేయం లేకుండా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పరోక్షంగా రాజకీయ పార్టీలు బలాబలాలను ప్రదర్శించేందుకు సిద్ధమయ్యాయి. నాలుగు మండలాల్లో అత్యధిక పంచాయతీల్లో ఏకగ్రీవం చేసుకునేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని నాయకత్వంలో పార్టీ ముఖ్య నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన వారితోపాటు పాత కాంగ్రెస్ నాయకత్వం అంది వచ్చిన రిజర్వేషన్లను ఆసరా చేసుకుని తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకునేందుకు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది.ప్రయత్నాలు కొంత అసంతృప్తిని కలిగించడం అధికార పార్టీకి లోటుగా మారింది.

## కాంగ్రెస్ గూటికి సిపిఐ బి ఆర్ ఎస్ నాయకులు

**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** ఇల్లందు సిపిఐ మండల శాఖ కార్యదర్శి వద్ల శ్రీను, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు వడ్డేపల్లి సురేష్ బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలనకు ఆకర్షితులై అభివృద్ధి బాటలో నడవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వద్ల శ్రీను, సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ, డైనమిక్ లీడర్ పూనెం సురేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ఎట్టి హరికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పూనెం మధు, ధనసరి రాజు, గూడెల్లి ఉపేందర్, పొడెం స్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిబండలో బాబాయ్, అబ్బాయి,అన్నా, తమ్ముడు మధ్య పోటీ

***దమ్మపేట రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త :***

పలు రాజకీయ పార్టీలకు వేదికగా ఉన్న ముష్టిబండలో చిత్ర, విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. సుమారు 2500 ఓటర్లు ఉన్న ఈ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని సిద్ధిని రాధా పోటీపడుతుండగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని కుసిని లక్ష్మి సర్పంచ్ రేసులో ఉన్నారు. తెరమీద అభ్యర్థులు వీరైన తెర వెనుక మంత్రాంగం నడిపించేది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావు గంగాధర్ రావు కాగా బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ సొసైటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీలో ప్రముఖ నాయకుడిగా ఉన్న రావు జోగేశ్వరరావు ఈ మంత్రంగాన్ని నడిపిస్తున్నారు. వీరి ఇరువురు స్వయాన బాబాయ్, అబ్బాయిలు. కొంతమంది మధ్యవర్తులు ఏకగ్రీవానికి ప్రయత్నించిన పట్టుదలతో ఇరువురు ఎన్నికలకే మొగ్గు చూపారు. గత ఎంపీటీసీ ఎన్నికల్లో బాబాయిని, అబ్బాయి ఖంగు తినిపించారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ని గెలిపించడం ద్వారా తమ కుమారుడికి గట్టి షాక్ ఇవ్వాలని బాబాయ్ ప్రయత్నిస్తున్నారు.గత ఎన్నికల్లో రావు జోగేశ్వరరావు కి మంత్రి తుమ్మల వర్గీయులు అండగా నిలవగా అనంతరం జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో దారులు వేరయ్యాయి. ప్రస్తుతం తుమ్మల వర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో ముష్టిబండ గ్రామానికి చెందిన కుకలకుంట కోనేశ్వరరావు ఐదో వార్డులో కాంగ్రెస్ మద్దతుతో పోటీ పడుతుండగా ఈయన సోదరుడు కుకలకుంట రవి ప్రత్యర్థిగా ఉండటం ఆ పంచాయతీ ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ,బిఆర్ఎస్ పార్టీ సమానంగా బలాబలాలు ఉండటంతో ఈ ఎన్నిక పంచాయతీలో ఉత్కంఠను కలిగిస్తుంది.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళాలి

### !! ఎంపిడిఓ రవీంద్రరెడ్డి

***దమ్మపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:***

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళాలని ఎంపిడిఓ రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. బుధవారం దమ్మపేట ఎంఆర్సిలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి దివ్యాంగ బాల బాలికలకు పలు రకాల ఆటల పోటీలు, డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎంపిడిఓ రవీంద్రరెడ్డి మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు భాగమని వారికి ప్రత్యేక సామర్థ్యాలు ఉంటాయని వాటిని గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. ఇదే క్రమంలో ప్రభుత్వ పరంగా వారికి కల్పిస్తున్నట్లు సౌకర్యాలను తెలిపారు. అదే విధంగా ఎంఇఓ లక్ష్మి మాట్లాడుతూ భవిత కార్యక్రమాల ద్వారా మండలంలో జరిగే అన్ని కార్యక్రమాలలో తల్లిదండ్రులు పిల్లలు పాల్గొనేలా చేసి వారిలో ఆత్మస్థైర్యం కలగజేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వాటిని వినియోగించుకొని ధైర్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం దుర్గారావు, సరస్వతి, దివ్య అనే ముగ్గురు దివ్యాంగులను సన్మానించారు. కాగా క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో భవిత నిర్వాహకులు నాగలక్ష్మి, కనకదుర్గ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రీసైడిరగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

***దమ్మపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:***

2వ సాధారణ ఎన్నికలు 2025 పురష్కరించుకొని ఎన్నికల సిబ్బందికి బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్






కార్యాలయంలో ప్రీసైడిరగ్ అధికారులకు నిర్వహించిన ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రీసైడిరగ్ అధికారులు స్థానిక ఎన్నికలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, ప్రీసైడిరగ్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం: ఎమ్మెల్యే జారె

***దమ్మపేట, డిసెంబర్3 ప్రభాతవార్త:***

శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం కేవలం 25 సంవత్సరాల వయస్సులోనే తన అమూల్యమైన ప్రాణాలను అర్పించి అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలతో అభిషేకించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జారె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. ఆయన వంటి వీరుల ధైర్యసాహసాలు రాష్ట్రం కోసం చేసిన పోరాటం ఈరోజు ప్రతీ తెలంగాణ వ్యక్తికి గర్వకారణమన్నారు. వారి కలల తెలంగాణను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే...

***సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాతవా***

వియం.బంజర వైపు నుండి సతుపల్లి వస్తూ కిష్టారం సమీప అంబేద్కర్ కాలనీ వద్ద కారు డివైడర్ను బలంగా ఢీ ఢీకొట్టిన సంఘటనలో మృతి చెందిన శవాలను సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, లు



బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలోఉన్న శవాలను పరిశీలించారు. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు కొంపల్లి కాలనీ చెందిన విద్యార్థులు సిద్దెసి జయ్ (16సం) మార్సకట్ల శశి, (11సం) చంద్రుగొండ మండలం, మహబూబ్ నగర్ చెందిన సాజిద్ (18 సం) అక్కడికక్కడే మృతి చెందగా పార్థివదేహాలని సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాస్పటల్ మార్చరీలో పార్థివదేహాలని సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,గాది చెన్నారావు, కమలపాషా, పింగళి శామ్యూల్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## దివ్యాంగులకు క్రీడా పోటీలు

### ఏఐటియుసి సహాయ కార్యదర్శి జె.గట్టయ్య

***రుద్రంపూర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:***

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్ లో దివ్యాంగులకు జిఎం శాలెం రాజు ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుర్తింపు సంఘం ఏఐటియుసి సహాయ కార్యదర్శి జె.గట్టయ్య మాట్లాడుతూ... దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించాలి విద్య, ఉద్యోగం, క్రీడలు, ఇతర సామాజిక కార్యకలాపాలలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యం అని అన్నారు. అదేవిధంగా దివ్యాంగుల పట్ల ఉన్న అపోహలను, భయాలను తొలగించి, వారిని సమాజంలో ఒక భాగంగా అంగీకరించేలా ప్రజలలో అవగాహన పెంచాలి,మరియు దివ్యాంగులు తమకున్న పరిమితులను అధిగమించి, ఎన్నో విజయాలు సాధించగలరని, వారికి ఆత్మవిశ్వాసం కల్పించి, ప్రోత్సహించాలి. ఈ కార్యక్రమం లో ఏరియా జీఎం షాలేం రాజు, కార్పొరేట్ జిఎం పర్సనల్ కిరణ్ కుమార్,సేవ కమిటీ అధ్యక్షురాలు మధురవాణి తదితరులు పాల్గొన్నారు.



## ముత్తమాల కు సిపిఎం మద్దతు



వైరా రూరల్ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)

వైరా మండలం విప్పల మడక గ్రామపంచాయతీ సర్పంచ్ గా బి ఆర్ఎస్ జనసేన పార్టీలు బలపరిచిన సిపిఎం అభ్యర్థిగా ముత్తమాల సంపూర్ణను సిపిఎం వైరా మండల కమిటీ ప్రకటించింది. సిపిఎం బిఆర్ఎస్ జనసేన శ్రేణుల అభీష్టం నిర్ణయం మేరకు సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు సమక్షంలో ముత్తమాల సంపూర్ణ ముత్తమాలవిజయరాజు,మరియు కార్యకర్తలు సిపిఎం పార్టీలో చేరారు. ముందుగా గ్రామంలో మంగళవారం సాయంత్రం భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు అమర జీవి గడేపల్లి వెంకటేశ్వర్లు భవన్ సిపిఎం కార్యాలయం వద్ద గరిడేపల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరంసిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు వారికి సిపిఎం కండువాకప్పి సాదరంగా సిపిఎం పార్టీలోకి చేర్చుకున్నారు.గత 50 సంవత్సరాల నుంచి సిపిఎం పరిపాలనలో విప్పలమడక గ్రామపంచాయతీ ఉందని తిరిగి ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని గెలిపించి గరిడేపల్లి వారసత్వాన్ని, ఎర్రజెండా అవునత్యాన్ని నిలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు సిపిఎం గ్రామ కార్యదర్శి గరిడేపల్లి సుబ్బారావు పారుపల్లి నాగేశ్వరరావు మేడ రాంబాబు మేడ శ్రీనివాసరావు రుద్రాక్షల సత్యనారాయణ బూర్గు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై దృష్టి సారించిన పార్టీలు.

ఏన్కూరు,డిసెంబర్ 03, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నగరా మోగింది.మూడు విడత ల్లో ఈ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.తొలి విడత ఎ న్నిక డిసెంబర్ 11వ తేదీన జరగనుండగా..రెండో విడతను డిసెంబర్ 14వ తేదీన..మూడో విడత ఎన్నిక డిసెంబర్ 17వ తేదీన నిర్వహించనుంది.అయి తే పార్టీలకు అతీతంగా ఈ ఎన్నికలు జరగనున్నటప్పటికీ..అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్..బీజేపీలు ఈ ఎన్నికలలో తాము బలపరిచే అ భ్యర్థుల ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.తాము బలపరిచే అభ్య ర్థుల గెలుపుకు వ్యూహాలు రచిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ అధికార బలం.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అధికార పార్టీగా పల్లె పోరులో (పంచాయ తీ ఎన్నికలు) ముందంజలో ఉంది.పథకాల అమలు వ్యూహం..ఇందిరమ్మ ఇ ల్లు..చీరలు..రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల పంపిణీ ద్వారా గ్రామీణ ఓట ర్ల మద్దతు పొందుతోంది.

ఈ పథకాలు గ్రామాలలో అమలులో ఉండటం వల్ల సర్పంచ్..వార్డు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు బలపడ్డారు.ఓటరు జాబితా లు రిలీజ్ తో మహిళ..యువ ఓటర్లపై దృష్టి సారిస్తున్నారు.అధికారం బలం.. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ను పల్లెల్లో ప్రబలంగా నిలబెట్టుతున్నాయి. బీఆర్ఎస్..గత పాలన అనుభవంతో పోటీ..అడ్డగోలు హామీలు..మాయ మాటలు చెప్పి..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ను మోసం చేసిందని..చదువుకున్న విద్యావంతులు పోలింగ్ రోజు బయట కు వచ్చి సరి అయిన నిర్ణయం తీసుకోవాలి.ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా ఓటు వేయాలని..రైతు నుండి విద్యార్థి వరకు..మహిళ నుం డి ఉద్యోగి వరకు ఎవరికీ న్యాయం చేయలేదని..సమాజంలోని ప్రతివర్గం కాం గ్రెస్ పార్టీ యొక్క మోసాన్ని గుర్తించండని..బీఆర్ఎస్ పార్టీ పది సంవత్స రాల పరిపాలన అభివృద్ధి..సంక్షేమ కార్యక్రమాల తోపాటు..రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు..వారు చేసిన ఎన్నికల హామీ అమలను దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీజేపీ..కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు..కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతలు పథకాల అమల్లో పొరపాట్లు..పారదర్శక త లోపం వంటి విషయాలలో తప్పిదాలు చూపిస్తూ విమర్శలు చేస్తూ ప్రజల ముందుకు వాచీ చేస్తున్నారు.పంచాయతీ ఎన్నికలను ఉపయోగించి గ్రామ స్థాయి నాయకత్వాన్ని పెంపొందించి తమ బలోపేతించుకోవాలని వ్యూహం రూపొందిస్తోంది.బీజేపీ వర్గాలు తమ పాలనలో ప్రజలకు ప్రయోజనాలు అం దించిన పథకాలను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరూపిం చుకోవాలని ప్రయత్నిస్తున్నాయి.గ్రామీణ ఓటర్ల ఆలోచన.. అయితే గ్రామీణ ఓటరు ఆలోచన ఎలా ఉన్నా..స్థానిక సమస్యలే అధిక స్థా యిలో ఈ పంచాయతీ ఎన్నికలను ప్రభావం చేయనున్నప్పటికీ..అందుకు అ నుగుణంగా వ్యూహాలు రచించే యోచనలో కాంగ్రెస్..బీఆర్ఎస్..బీజేపీలు ఉ న్నాయి.స్థానిక పరిస్థితులను బట్టే సర్పంచ్..వార్డ్ మెంబర్..అభ్యర్థుల ఎంపిక ఉండాలని..పార్టీలు ఇప్పటికే కింద క్యాడర్ కు సంకేతాలు పంపాయి.ఈ దిశ గా అన్ని పార్టీలు గెలుపు గుర్రాల కోసం వెతుకులాట ప్రారంభించాయి.దీంతో గ్రామాలలో సందడి వాతావరణము నెలకొంది.

## నిజ జీవితంలో సకలాంగుల కన్నా మీరే హీరోలు.



ఏన్కూరు,డిసెంబర్ 03, ప్రభాత వార్త :

దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని..అంగవైకల్యం దేనికి అడ్డు రాదని..నిజ జీవితంలో సకలాంగుల కన్నా వీరే హీరోలని ఏన్కూరు మండల విద్యాశాఖ అధికారిని ఎన్.వాసవి దేవి అన్నారు.ప్రపంచ అంతర్జాతీయ ది వ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఏన్కూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన దివ్యాంగుల సమావేశంలో మండల వి ద్యాశాఖ అధికారి వాసవి దేవి మాట్లాడుతూ..అనుకున్న లక్ష్యసాధన దిశగా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే విజయం వరిస్తుందని ఆమె అన్నారు.ది వ్యాంగులు ఆత్మన్యూనతా భావాన్ని పక్కనపెట్టి..ఆత్మ విశ్వాసంతో ముంద డుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని ఆమె అన్నారు.దివ్యాంగులమనే భావ నను మనసులో నుండి తీసివేయాలని ఆమె అన్నారు.పట్టుదల ప్రతిభ ఉ న్నప్పుడే సమాజంలో రాణిస్తారని..ఎందరో దివ్యాంగులు తమ ప్రతిభతో అ నేక రంగాలలో రాణించారని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరు తమ కాళ్ళపై తమ నిలబడి సమాజానికి ఆదర్శంగా నిలిచారని ఆమె అన్నారు.నేటి సమాజంలో అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉన్నవారు ప్రపంచంలోనే గుర్తింపు పొంది న సంస్థలు నెలకొల్పిన వారు ఉన్నారని..ప్రతి ఒక్కరు తమ ఆత్మస్థైర్యంతోనే ముందుకు నడిచి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆమె తెలిపారు.అనంత రం పాఠశాల ఆవరణంలో దివ్యాంగులకు క్రీడలు నిర్వహించారు.ఈ కార్య క్ర మంలో పాఠశాల ఇన్ చార్జి హెచ్ రాఘవరావు,అరుణ కుమార్,రవి కిరణ్, శ్రీ ధర్,భవిత ఇంచార్జ్ సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురం లో కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి ఏకగ్రీవం

వైరా రూరల్ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)





వైరా మండలం డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నూతి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు లక్ష్మీపురంలో ఆరుగురు సర్పంచ్ అభ్యర్థికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. చర్చల అనంతరం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా బిఆర్ఎస్ పార్టీ మద్దతు తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ పదవిని నాలుగు వార్డులను బి ఆర్ ఎస్ పార్టీ తీసుకుంది.అదేవిధంగా మంగళవారం వైరా మండలం గోవిందాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రంగశెట్టి కళావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గోవిందాపురంలో నలుగురు సర్పంచి స్థానాల అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు గ్రామ పెద్దలు పార్టీ నాయకులు చర్చలు అనంతరం పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు మంగళవారం నామినేషన్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో ఉన్న రంగిశెట్టి కళావతి నామినేషన్ ఒక్కటే మిగిలింది. దీంతో సర్పంచిగా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు అధికారులు ప్రకటించాల్సి ఉంది అట్టి గ్రామంలో 8 వార్డులు గాను ఐదు వార్డులు ఏకగ్రీవయ్యాయి. మిగిలిన మూడు వార్డుల అభ్యర్థులు నామినేషన్ పత్రాలు ఉపస్తరించుకోవడంతో సర్పంచి అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు దీంతో వైరా మండలంలో నాలుగు పంచాయతీలు పుణ్య పురం గోవిందాపురం స్నానాల లక్ష్మీపురం నారపనేనిపల్లి కాంగ్రెస్ ఖాతాలోకి చేరినట్టు అయింది.




## వైరా లో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



వైరాటౌన్ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)

స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దివ్యాంగ బాల బాలికల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూతకాని స్వప్న అధ్యక్షత వహించారు. జిల్లా సమగ్ర శిక్ష సి.యం.ఓ. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా సమగ్ర శిక్ష సి.ఎం.ఓ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సాధారణ విద్య, సహిత విద్య, ప్రత్యేక విద్య ల ఆవశ్యకత ను వివరించారు. అనంతరం దివ్యాంగ బాల బాలికలకు ఉపకరణాల పంపిణీ జరిగింది. వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలు గుర్తించబడిన పిల్లలకు ఉచితంగా అందించటం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం జరిగింది. మండలం లోని దివ్యాంగ బాలికలకు డాక్టర్ శ్వేత సహాయ సహకారాలతో శానిటరీ నాప్కిన్స్ అందించటం జరిగింది. జి.హెచ్.ఎస్. వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవ రావు, హైస్కూల్ హెచ్.ఎమ్. మల్లీశ్వరి, ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రావణి, తాళ్లూరి రవికుమార్, వల్లంకొండ అజిత, ఫిజియో థెరపిస్ట్ జి. వసంత, ఉపాధ్యాయ బృందం, యం.ఆర్.సి. సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమల్లో వృద్ధులకు అన్నదానం



వైరా రూరల్ డిసెంబర్ 3 (ప్రభాతవార్త )

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఉన్న వృద్ధుల విశ్వాస వసతి గృహం నందు వైరాకు చెందిన అనుమోలు క్లాత్ స్టోర్ అధినేత అనుమోలు శ్రీనివాసరావు ఉమాదేవి దంపతుల మనవరాలు దేవాన్షిత పుట్టినరోజు వృద్ధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపాప పుట్టినరోజు పురస్కరించుకొని ఆశ్రమంలో బుధవారం వృద్ధుల వసతి గృహం నందు 20 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారికి బెడ్ షీట్లను అందించారు. అనంతరం పుట్టినరోజు పురస్కరించుకొని ప్రాంగణంలో ఉన్న అజరయ్య మెమోరియల్ స్కూల్ పిల్లలకు బుక్స్ పెన్నులను అందించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు దంపతులు మాట్లాడుతూ మా మనవరాలి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమల్లో వృద్ధులకు అన్నదానం నిర్వహించడం బెడ్ షీట్స్ ను పిల్లలకు కావలసిన మెటీరియల్ అందించటం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాన్షిత తల్లిదండ్రులు మోనిష్ రవళి సముద్రాల పూర్ణచంద్రరావు అన్నపూర్ణ సాయి రామ్ లక్ష్మి ఆశ్రమ బాధ్యురాలు కవిత తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్ శ్రీజ.

*వేంసూర్,డిసెంబర్ 3,ప్రభాతవార్త.*

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మూడవ దశలో భాగంగా నామినేషన్ల స్వీకరణ తొలి రోజు,వేంసూర్ క్లస్టర్ లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని



బుధవారం రోజు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీజ పరిశీలించారు.మండల అధికారులకు తగు సూచనలు సలహాలు అందజేశారు.ఎటువంటి అవాంతరాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏపీ చలపతిరావు,ఎంపీడీవో కావ్య,ఎంపీఓ రంజిత్ కుమార్,ఎస్సై కవిత, పంచాయతీ సెక్రటరీ కిషోర్ బాబు,మండల అధికారులు,పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోని "డంపర్ వాహనాన్ని" ప్రారంభించిన ఎమ్మెల్యే....

### సిబ్బందికి యూనిఫామ్ అందించిన ఎమ్మెల్యే....

*సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రతిరోజు వ్యాపార దుకాణాల ముందు వివిధ రకాల చెత్తాచెదారాలు పేరుకుపోయి ఉండటంతోవీటిని శుభ్రం చేయటానికి గాను మున్సిపల్ కమిషనర్ కే నరసింహం రూ 38 లక్షలరూపాయల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన డంపర్ ప్రెసర్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



చేతులు మీదుగా బుధవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక ఫైనాన్స్ నిధులు రూ 38 లక్షలు నిధులతో కొనుగోలు చేసిన ఈ నూతన డంపర్ ప్రెసర్ తో పట్టణంలోని ప్రధానరోడ్లుశుభ్రపడనున్నాయి. సత్తుపల్లి టు అశ్వారావుపేట వైపు వెళ్లే ప్రధాన రహదారి, సత్తుపల్లి టు ఏంసూరు వైపు వెళ్లే రహదారుల ,ఇరువైపులా నిల్వ ఉన్న చెత్తను ప్రతిరోజు శుభ్రం చేయటం వల్ల రహదారి నీటుగా ఉంటుందని తద్వారా పట్టణంఆహ్లాదకరవాతావరణంలో ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. అనంతరం మున్సిపాలిటీ జనరల్ నిధులతో కొనుగోలు చేసిన యూనిఫామ్లను, పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ సిబ్బందికి దాదాపు 116సిబ్బందికి యూనిఫాములను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మున్సిపల్ ఏఈ సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్, నాయకులు,కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్న వారిలో ఉన్నారు.



## సత్తుపల్లి మండలంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు వీరే....

*సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలంలో ఈనెల 17వ తారీఖున జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డుల అభ్యర్థుల ఎంపికలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల సూచనలు, సలహా మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కసరత్ చేసి ఫైనల్ జాబి తానుసిద్ధం చేశారు . మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా జనరల్ కు కేటాయించిన పంచాయతీల్లో సర్పంచి అభ్యర్థికి ఆశావహుల సంఖ్య ప్రతి గ్రామంలో తీవ్రంగా ఉండటంతో ఎంపిక చేయటం మండల స్థాయి నాయకులుకి తీవ్ర తలనొప్పి ఏర్పాటప్పటికీ ఎట్టకేలకు కొందరిని బుజ్జగింపులతో సరిచేసి అయ గ్రామపంచాయతీలో అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన అభ్యర్థులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, మండల పార్టీ సీనియర్ నాయకులు చల్లగుల్ల



నరసింహారావులు బుధవారం ప్రకటించారు. జనరల్ కేటాయించిన పంచాయతీలైన చెరుకుపల్లికి, బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, కిష్టారంకు నరుకుల్ల రాజేశ్వరి, బేతుపల్లి, కొప్పుల శ్రీనివాసరావు, తుంబురు చీకటి చిట్టి రావు, కిష్టాపురం, పొన్నగంటి జోగారావు, లను ఎంపిక చేశారు. జనరల్ మహిళలకు కేటాయించిన స్థానాలైన రేజర్ల పంచాయతీకి భీమిరెడ్డి అరుణ, రామ గోవిందాపురం, తోట హైమా, బుగ్గపాడు, మోదుగుమూడి తులసీదేవి, రామానగరం, ఒంటెద్దు వెంకటమ్మ సాయిలు, లను ఎంపిక చేశారు. కాకర్ల పెల్లి చల్లారి వెంకటేశ్వరావు (బీసీ జనరల్) గంగారం ( బిసి మహిళ) కాకర్ల రేవతి లను, ఎంపిక చేశారు. ఎస్టి జనరల్ పంచాయతీలైన పాకల గూడెం, ధారావతు సునీత, సిద్దారం, తోటకూర లక్ష్మయ్య, రుద్రాక్ష పల్లి, పాయం నాగేంద్రబాబు, లనుఎంపిక చేశారు. ఎస్టీ మహిళ పంచాయతీలైన గౌరి గూడెం తోటకూర అనూష, యాతాల కుంట తాటి మహేశ్వరి, లను ఎంపిక చేశారు. ఎస్సీ జనరల్ పంచాయతీ లైన కొత్తూరు అయినంపూడి శ్రీనివాసరావు, తాళ్ల మడ సకుర్తి కృష్ణ, సదాశివుని పాలెం, చాట్ల దుర్గ లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఎంపిక చేయడం జరిగింది. రేగళ్లపాడు గ్రామపంచాయతీ సిపిఐఎం మాస్ లైన్ పార్టీకి కాంగ్రెస్ మద్దతు తో కేటాయించడం జరిగింది . పైన ఎంపికైన అభ్యర్థులు గురు, శుక్రవారాల్లో తమ నామినేషన్లు వేయటానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు వారు తెలిపారు.

## తల్లాడ మండలంలో 12 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు

### భారీ ర్యాలీతో పినపాక లో గుర్రం నామినేషన్

*తల్లాడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

మూడో దశ గ్రామ పంచాయతీ లకు ఎన్నికల కు సంబంధించి బుధవారం తల్లాడ మండలంలో 12 మంది పంచాయతీ సర్పంచ్ లకు 52 మంది వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలో 7 గ్రామ పంచాయతీ లు ఉండగా 15 పంచాయతీ లకు పైగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య పోటీ రసవత్తరంగా సాగే పరిస్థితి కనిపిస్తుంది. పినపాక లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ రావు తన సతీమణి తో కలిసి భారీ ర్యాలీగా తరలివచ్చారు.






## సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి...

### బిజెపి నేత నంబూరి...

*సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కొత్తగూడెంలో జరిగిన బహిరంగ సభలోహిందూ సమాజాన్ని తలవంచుకునేలా చేసిన వ్యాఖ్యలు



వెంటనే వెనక తీసుకోవాలని లేకపోతే హిందూ సమాజం కు క్షమాపణ చెప్పాలని బిజెపి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు పేర్కొన్నారు. సత్తుపల్లి బిజెపి కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో హిందూ సమాజం పట్ల అవవేలనగా మాట్లాడటాన్ని సభ్య సమాజం తప్పుపడుతుందని ఈ మాటలను సీఎం వెనక్కి తీసుకోవాలని నంబూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పడిగల మధుసూదన్ రావు ,జిల్లా నాయకులు చీకటి వసంతరావు ,మెరుగు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సర్పంచ్ లకు 11, వార్డులకు 24 నామినేషన్లు...

### నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన జెసి శ్రీజ...

*సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల మూడో దశ నామినేషన్ల స్వీకరణ తొలి రోజు అయిన బుధవారం సత్తుపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలో గాను ఏడు పంచాయతీల నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా 11మంది నామినేషన్ లో దాఖలు చేయగా, వార్డు సభ్యులుగా 24 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రా లైన మండలంలోని కిష్టారం, ఏం సూర్ లోని లింగపాలెం కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ బుధవారం పరిశీలన చేసి అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆమె వెంట ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, తాసిల్దార్ పు న్నం సత్యనారాయణ, ఎంపీఓ జోష్నాదేవి, జిపి కార్యదర్శి రమణ స్వామిలు ఉన్నారు. పంచాయతీల వారీగా నామినేషన్లు బుగ్గపాడు సర్పంచ్ అభ్యర్థిగా ఒక నామినేషన్, వార్డులకు 8 నామినేషన్లు, చెరుకుపల్లికి రెండు సర్పంచ్ నామినేషన్లు, వార్డులకు నాలుగు నామినేషన్లు, కాకర్ల పల్లి కి సర్పంచిగా రెండు నామినేషన్లు, వార్డులకు మూడు నామినేషన్లు, కిష్టారం సర్పంచ్ కి మూడు నామినేషన్లు, వార్డులకు రెండు నామినేషన్లు, కొత్తూరు వార్డుకుఒకటే,నారాయణపురంలోవార్డుకిరెండు,రేగళ్లపాడు లో వార్డుకిరెండు, రేజర్ల లో వార్డుకి ఒకటినామినేషన్లు కాగా, సదాశివుని పాలెం, తాళమడ, యాతాలకుంట లలో పంచాయతీ సర్పంచ్ గా ఒక్కొక్క నామినేషన్ చొప్పున దాఖలు చేశారు. యాతాల కుంట్లో ఒక వార్డుకు ఒక నామినేషన్ దాఖలు చేసినట్లు ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు.



# 32 పంచాయతీలలో సర్పంచ్ పదవులకు 161 నామినేషన్ లు

### 300 వార్డులకు 663 నామినేషన్ లు

*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు మూడు రోజుల పాటు నామినేషన్ ల ప్రక్రియ ముగిసింది. బుధవారం జరిగిన స్క్రూటిని తర్వాత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మొత్తం



గ్రామపంచాయతీల సర్పంచ్ ల పదవులకు 161 నామినేషన్ లు దాఖలు చేశారు. 300 వార్డులకు గాను 663 నామినేషన్ లు దాఖలు చేశారు. మండలం లోని ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్, 8 వార్డులకు సింగిల్ నామినేషన్ లు దాఖలు చేశారు. దీంతో ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ ఏకగ్రీవంకు అవకాశం దక్కింది. అదే విధంగా కట్టుకాచారం లో 8 వార్డులకు గాను 7 వార్డులకు సింగిల్ నామినేషన్ లు దాఖలు చేశారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీకి మొత్తం సర్పంచ్ స్థానం కు 10 నామినేషన్లు వేయగా, 6 గురు జాబితాలో నిలిచారు. 14 వార్డులకు గాను అధికంగా 58 నామినేషన్ లు దాఖలయ్యాయి. పైనంపల్లి పంచాయతీకి 10 నామినేషన్లు వేశారు.

# ప్రతిభకు అంగవైకల్యం అడ్డంకి కానేకాదు..

### ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్మండలకేంద్రంలోని భవిత కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

*కూసుమంచి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త) :*

ప్రతిభ నిరూపించుకోవాలంటే వైకల్యం అడ్డు కానేకాదని కూసుమంచి ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని భవితకేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వైకల్యం ఉందని బాధపడడం కంటే దానిని జయించేందుకు మానసిక సంసిద్ధత ఉంటే ఏదైనా సాధించగలుగుతారని పిల్లలను ఉద్దేశించి అన్నారు. శరీరానికి మాత్రమే వైకల్యం అన్నారు. మనసుకు వైకల్యం ఏమీ ఉండదని, చదవులపై మనసు లగ్నంచేసి అత్యున్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. లూయిా బ్రెయిల్ కండ్లు కనిపించకపోయినా కూడా చదువుకుని అంధులకోసం బ్రెయిలీ లిపినే కనుగొన్నారని గుర్తుచేశారు. ఇటీవల కాలంలో అంధులు మనదేశం తరఫున క్రికెట్ ఆడి ప్రపంచ కప్ గెలవడం మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు నిర్వాహకులు పలు అంశాలలో క్రీడాపోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు ఎంపీడీవో చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ కళ్యాణి, ఫిజియోథెరపిస్ట్ నాగలక్ష్మి ్ర, కేర్ టేకర్ పుష్ప, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ అనిత, ఉపాధ్యాయులు భాస్కర్, ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.



# పంట అవశేషాలు కాల్చడం వల్ల భూసారం తగ్గుతుంది

### రైతుశిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ సరిత

### కూసుమంచి రైతువేదికలో అవగాహన సదస్సు

*కూసుమంచి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త) :*

పంట అవశేషాలను తగులబెట్టడం కారణంగా భూమిలో సారం తగ్గుతుందని, మేలుచేసే కర్బన రసాయనాలు నశించి రైతులు అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందిని, తద్వారా అధికంగా పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని రైతుశిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ సరిత



అన్నారు. బుధవారం కూసుమంచి రైతువేదికలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట అవశేషాలు కలియదున్నుకోవాలని సూచించారు. తద్వారా భూమి సారవంతంగా మారుతుందని తెలిపారు. కాల్చి వేయడం వల్ల మేలుచేసే సూక్ష్మజీవులు నశించి భూమి తన స్వరూపాన్ని కోల్పోతుందని తెలిపారు. సహజసిద్ధంగా భూమికి సారం పెరగాలంటే అవశేషాలను భూమిలోనే కలియదున్నుకోవాలని సూచించారు. అనంతరం రైతుశిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి భాస్కర్ రైతులకు నేరుగా వెదజల్లే విధానం గురించి అవగాహన కల్పించారు. జీవన ఎరువుల ప్రాముఖ్యతను మరో అధికారిణి అరుణకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, ఏఈవోలు జానీ, ప్రియాంక, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో బాంబు కలకలం...

### రైల్వే స్టేషన్లో పేలిన నాటు బాంబు...

### ప్రజల ప్రాణాలు కాపాడిన శునకం...

### మృతి చెందిన వీధి కుక్క పరుగులు తీసిన ప్రయాణికులు..

*.కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

అప్పటివరకు అంతా నిశ్శబ్దమే... అందరూ ఎవరి పనుల్లో వాళ్ళు బిజీగా ఉన్నారు... విధి నిర్వహణలో రైల్వే అధికారులు, సిబ్బంది నిమగ్నమైతే... రైలు రాక కోసం ప్రయాణికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తమ గమ్యస్థానాలకు సురక్షి తంగా చేరుకుందామని అనుకుంటున్న సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దం... అందరూ భయభ్రాంతులకు గురయ్యారు... అసలు ఆ శబ్దం ఎక్కడి నుంచి వచ్చింది... ఏంటి... అని తేరుకునే లోపు వీధి కుక్క రైల్వే ట్రాక్ పై చనిపోయి ఉండడాన్ని గమనించి... అది బాంబు సౌండ్ కావడంతో ప్రయాణికులు, సిబ్బంది పరుగులు తీశారు. జిల్లా కేంద్రమైన భద్రాద్రి కొత్తగూడెంలో బుధవారం ఉదయం నాటు బాంబు కలకలం రేపింది... కొత్తగూడెం రైల్వే స్టేషన్లో ఒకటో నెంబర్ ప్లాట్ ఫారం రైల్వే ట్రాక్ పై వీధి కుక్క బాంబుని కొరకడంతో నాటుబాంబు పేలింది. ఈ పేలుడుకి శునకం అక్కడికక్కడే మరణించింది. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో గాని రెండు సంచులలో నాటు బాంబులను ఒకటో నెంబర్ ప్లాట్ఫారం వద్ద చెత్త కుప్పలో ఉంచినట్లు తెలుస్తోంది. అసలు ఈ బాంబులు ఎక్కడి నుంచి వచ్చాయి, బాంబుల లో ఉపయోగించిన సామాగ్రి అగంతకులకు ఎక్కడి నుంచి వచ్చిందనే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. జిల్లా కేంద్రం నడిబొడ్డులోని రైల్వే స్టేషన్ లో బాంబు పేలుడు తీవ్ర కలకలం రేపింది. పేలుడు దాటికి తీవ్ర శబ్దం రావడంతో రైల్వేస్టేషన్లోని ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు. దీనిపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నారు.






# దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

### టి డి జేఏసీ చైర్మన్ పీవీ చలమయ్య పిలుపు

### ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు టీడీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల



దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం తరుపున రూ.50 వేల విలువైన బ్యాటరీ త్రీ వీలర్ ను లాటరీ ద్వారా దివ్యాంగుడు మామిడి కొండలరావుకు ఉచితంగా అందజేశారు. కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. టి డి జేఏసీ చైర్మన్ టీవీ చలమయ్యను దివ్యాంగులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీ జేఏసీ చైర్మన్ టీవీ చలమయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చెప్పారు. పెండింగ్ లో ఉన్న పెన్షన్స్ లను వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు గడిపూడి భాస్కరావు, వేణు, నాగేశ్వరరావు, వెంకట్, ఇస్లావత్ రామారావు, వీరన్న, పి.నాగరాజు, ఉపేందర్, పుల్లయ్య, నాగేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ చారీ సేవలు మరవలేనివి

*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారీ సేవలు మరవలేనవి అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు మాదాసు శ్రీనివాసరావు వెల్లడించారు. ఉద్యమకారుడు శ్రీకాంత్ చారీ వర్థంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంత్ చారీ అమరుడైయ్యారని అన్నారు. ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానంతో గౌరవించాలని ఆయన చెప్పారు. ఉద్యమకారుల సమస్యల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను ప్రభుత్వం గుర్తుంచుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు గోపగాని శంకరరావు, రాజేందర్, బెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు, నాగమణి, యం.వెంకటేశ్వర్లు. కాకామాను మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం డిసెంబర్ 3, ప్రభాతవార్త**

మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల వద్ద పంచాయతీ ఎన్నికల ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ కేంద్రం/ఓటర్ ఫెసిలిటేషన్



కేంద్రం సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే కొణిజెర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలాలలో డిసెంబర్ 5 నుంచి డిసెంబర్ 10 వరకు, రెండవ విడత ఎన్నికలు జరిగే కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాలలో డిసెంబర్ 8 నుంచి డిసెంబర్ 13 వరకు, మూడవ విడత ఎన్నికలు జరిగే ఏన్కూర్, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాలలో డిసెంబర్ 11 నుంచి డిసెంబర్ 16 వరకు సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త:




స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ను బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరెంటెంట్ రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆఫ్ ది పార్టీ అవుటుపల్లి రాంబాబు, సిపిఎం పార్టీ ఎండి. సలీం ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా

# పోలీసు సిబ్బంది పనిచేయాలి





### ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బంది ప్రణాళికతో పోలీసు విధులు..

### ఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యొక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కిసాన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్స్, సరిహద్దు చెక్ పోస్టులు, రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సభలు, సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలను నియత్రించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా !!అర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐలు రాజు, మురళి, రూరల్ డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.




## వ్యాధుల వివరాలను ప్రతిరోజూ కచ్చితంగా నమోదు చేయాలి

### డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్

కొత్తగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల వైద్య సిబ్బందికి ఐహెచ్ఐపి పోర్టల్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ... ఐహెచ్ఐపి పోర్టల్‌లో సిండ్రామిక్ సర్వైలెన్స్‌కు సంబంధించిన 22 సిండ్రోములు, 33 వ్యాధుల వివరాలను ప్రతిరోజూ కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సంబంధిత అన్ని ప్రైవేటు ఆరోగ్య సంస్థలు ఈ మార్గదర్శకాలను అచ్చం అమలు చేయాలనీ ఆదేశించారు. అదే విదంగా క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్, పిసిపిఎన్డిటీ ఆక్ట్, ఎంటీపి ఆక్ట్ ల అమలు విధానాలపై కూడా పూర్తి వివరాలు తెలియజేశారు. జిల్లాలో సిజేరియన్ శస్త్రచికిత్స ల శాతం తగ్గించే చర్యలను తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి ్మ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, ఎపిడమాలజిస్ట్ ఇమ్మాన్యుయేల్, డిడిఎం శ్రీను, ఏఎంఓ కుమారస్వామి, వివిధ ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌ల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణా కేంద్రాలను పరిశీలించిన సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్‌రెడ్డి

కొత్తగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పర్యవేక్షణకు నియమితులైన పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి బుధవారం జిల్లాలోని పలు మండలాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచనలు జారీ చేశారు. ముందుగా ఆయన ఆర్వోలు ఏ ఆర్ ఓ ల శిక్షణ కేంద్రాలను సందర్శించారు. పరిశీలనలో భాగంగా పాల్వంచ మండలంలోని అనుబోస్ కాలేజీలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేసి, శిక్షకులు ఇస్తున్న మార్గదర్శకాలు, శిక్షణ పాఠ్యాంశాలు, హాజరు రికార్డులు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. అనంతరం బర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , భద్రాచలం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి అందజేస్తున్న నామినేషన్ ప్రక్రియ, కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల రోజున చేపట్టాల్సిన వివిధ విధులపై శిక్షణ నాణ్యతను సమీక్షి ంచారు. శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు, సమృద్ధిగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ... గ్రామపంచా యతీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవి. ప్రతి ఆర్వో , ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది చట్టబద్ధంగా తమకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వర్తించాలి అని అన్నారు. శిక్షణా దశలోనే అన్ని విధానాలు పూర్తిగా అవగాహన చేసుకుని తర్వాత క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలి. చిన్న తప్పిదం కూడా ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి చర్యలో జాగ్రత్త వహించాలి" అని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని సూచనలు, మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. తదుపరి నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు లక్ష్మిదేవిపల్లి మండలంలోని జీపీ లక్ష్మిదేవిపల్లి, జీపీ శ్రీనగర్ కాలనీ అలాగే సుజాత్‌నగర్ మండలంలోని జీపీ సీతంపేట బంజారా, జీపీ సర్వారం కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రత, సిబ్బంది హాజరు, క్యూలైన్ వ్యవస్థ మొదలైన అంశాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా కార్యాచరణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందని పరిశీలకులు తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.